ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్ డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-07-2025,బుధవారం

## శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయాల నిర్మాణానికి నిధులు పెంపు



**జూలై23,తిరుమల:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతోబాటు ఇతర ప్రాంతాల్లోనూ సనాతన హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా జనబాహుళ్యంలోనికి తీసు కెళ్ళేందుకు మతమార్పిడులను అరికట్టేందుకు శ్రీవాణిట్రస్ట్ ద్వారా నిర్మించే ఆలయాలకు నిధులు మూడు కేటగిరీలుగా విడుదల చేయనున్నారు. ఇందుకు దీనిపై సుదీర్ఘంగానే చర్చించిన ప్రస్తుత టిటిడి పాలకమండలి పూర్తిస్థాయిలో నిర్ణయం తీసుకుంది. మారుమూల గ్రామాల్లోనేగాక ఎస్సీ, ఎస్టీ వెనుక బడిన ప్రాంతాలు, గిరిజన తాండాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించాలని టిటిడి ఇప్పటికే ఆమోదించింది. ఈ ఆలయాల నిర్మాణాలు పక్కాగా నిర్వహించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు ఇది వరకు 10 లక్షల రూపాయలు మాత్రమే విడుదలయ్యేది. ఈ నిధులు విడుదల ఇప్పుడు మూడు కేటగిరీల్లో చేపట్టనున్నారు. మంగళ వారం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి పాలకమండలి సమావేశం జరిగింది.టిటిడి. ఛైర్మన్ బిఆరా నాయుడు, శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నేతృత్వంలో శ్రీవాణిట్రస్ట్ ద్వారా ఆలయాల నిర్మాణంపై సమీక్షించి అనుగుణంగా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో నిరాదరణకు గురైన ఆలయాల ధూప దీపనైవేద్యాల నిర్వహణకు ప్రణాళికలు, వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించిన ఆలయాలకు అవసరమైన నిదులు కేటాయింపుపై సమీక్షించారు.శ్రీవాణి ట్రస్ట్ నిబంధనల్లో కీలక >>2



## పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు!

**జూలై23,తెలంగాణలో పేదలకు** అందుబాటులో గృహనిర్మాణ అవకాశాలను విస్తరించే దిశగా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది.ఇప్పటి వరకూ గ్రామ ప్రాంతాల్లో మాత్రమే కొనసాగిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లోనూ అమలు చేయాలని నిర్ణయించుకుంది.పేదలు నివసించే ప్రాంతాల్లోనే జీ+3 మోడల్‌లో అపార్టుమెంట్ల తరహాలో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం యోచనలో ఉంది.స్థలాల గుర్తింపు ప్రక్రియ ప్రారంభం ఈ మేరకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్వర్యంలో ఈ పనులు వేగంగా ప్రారంభం కానున్నాయి.ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి త్వరితగతిన నివేదిక ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు.పట్టణాల్లో భూముల కొరత ఉన్న నేపథ్యంలో,అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను ఉపయోగించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.అధికారులపై బాధ్యత-పూర్తి చేయని ఇళ్లను పూర్తి చేయాలి ఇకపోతే ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను త్వరగా పూర్తి చేయాలన్న దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పట్టణాల్లో నివసిస్తున్న పేదలకు గృహావసరం తీరే అవకాశం ఉంది.త్వరలోనే స్థలాల ఎంపిక,నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశముందని సమాచారం.ఈ చర్యలు పేదల జీవితాల్లో స్థిరత్వం కలిగించేలా ఉండబోతున్నాయి.

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్



**జూలై23,:తెలంగాణ ముఖ్యమంత్రి** రేవంత్ రెడ్డి ఇవాళ ఢిల్లీ పర్యటనకు బయలుదేరనున్నారు. రాష్ట్రానికి కీలకమైన విషయాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే దిశగా ఈపర్యటన కొనసాగనుంది. ముఖ్యంగా బీసీ వర్గాల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని,పార్లమెంటులో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింపజేయాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీతో రేవంత్ కీలక సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.ప్రధాని,రాష్ట్రపతిని కలవనున్న సీఎంసీఎం రేవంత్ ఈ పర్యటనలో ప్రధానమంత్రి మోదీతో పాటు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలవనున్నారు. బీసీలకు సమాన న్యాయం కల్పించేందుకు అవసరమైన చట్టసవరణలపై రాష్ట్రపతి దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేయనున్నారు.తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లే ఈ అభ్యర్థనకు సానుకూల స్పందన వచ్చే అవకాశాలున్నట్లు కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.కాంగ్రెస్ పెద్దలతో సమావేశాలు ఈ పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేతలతోనూ సీఎం సమావేశం కానున్నారు.పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సీనియర్ నేత సోనియా గాంధీ,రాహుల్ గాంధీలతో భేటీ అయి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నారని తెలుస్తోంది.సీఎం రేవంత్ వెంట రాష్ట్ర మంత్రులు,ముఖ్య అధికారులు కూడా ఢిల్లీకి వెళ్లనున్నారు.ఈ పర్యటన రాష్ట్ర రాజకీయ పరిపక్వతకు దోహదపడేలా ఉండనుంది.

## తెలంగాణ లో ఈరోజు స్కూళ్లు, కాలేజీలు బంద్ - ఎస్ఎఫ్ఐ



**జూలై23,తెలంగాణ రాష్ట్రంలో** విద్యా రంగ సమస్యల పరిష్కారానికి సంబంధించి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈరోజు బంద్‌కు పిలుపునిచ్చింది.ప్రైవేటుమరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని తక్షణం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది.విద్యా వ్యవస్థ వాణిజీకరణకు వ్యతిరేకంగా ఈబంద్ చేపట్టినట్లు ఎస్ఎఫ్ఐ ప్రకటించింది.ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌ల విడుదలపై నిరసన ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, తక్షణమే విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని, స్కాలర్షిప్ మంజూరుపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేలాది మంది విద్యార్థులు ప్రభుత్వం చర్యల ఆలస్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై స్పందించకపోతే ఉద్యమం మరింత ఉధృతమవుతుందనిహెచ్చరించారు.విద్యాసంస్థలుబంద్‌కు సహకారం-తల్లిదండ్రులకు సమాచారం ఈబంద్‌కు ఆల్రెడీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు స్పందించాయి.విద్యార్థుల తల్లిదండ్రులకు మెసేజ్‌లు పంపించి ఇవాళ సెలవు ప్రకటించాయి.ఫీజుల భారంతో విద్యార్థుల భవిష్యత్తు సంక్షోభంలో పడుతున్నదన్న అభిప్రాయంతో విద్యార్థి సంఘాలు,తల్లిదండ్రుల సంఘాలు ఈబంద్‌కు మద్దతు తెలిపే అవకాశం ఉంది. ఎస్ఎఫ్ఐ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కాలేజీలపై బంద్ ప్రభావం చూపనుంది.

## మిథున్ రెడ్డికి స్వల్ప ఊరట : ఏసీబీ కోర్టు నిన్న ఆదేశాలు జారీ



**జూలై23,వైసీపీ ఎంపీ** పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.లిక్కర్ స్కామ్ లో కీలక నిందితుడిగా మిథున్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు.అనంతరం కోర్టు ఆదేశాలతో ఆయన్ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్న మిథున్‌కు స్వల్ప ఊరట లభించింది.ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.జైలులో మోలిక వసతులు కల్పించాలంటూ కోర్టు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.విజయవాడ ఏసీబీ కోర్టు విచారణలో, మిథున్‌కు వెస్టన్ కమోడ్,మంచం,దుప్పటి,దిండు ఉండే గది ఇవ్వాలని తీర్పు వెలువరించింది. అవసరమైనమందులు,సహాయకుడు,వాటర్‌బాటిల్స్, టేబుల్, పేపర్‌పెన్నులు, అవసరమైతే టీవీ కూడా అందించేందుకు అనుమతి ఇచ్చింది.ఖర్చు భారం మిథున్‌పైనే ఈ ప్రత్యేక వసతులన్నిటికీ ఖర్చు భారం మిథున్ రెడ్డిపై ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది.జైలు బయట నుంచి ఆహారం తీసుకు రావాలంటే అండర్‌టేకింగ్ లెటర్ ఇవ్వాలన్నది కోర్టు స్పష్టమైన ఆదేశం.జైలులో మోలిక వైద్య వసతులు కల్పించాలన్న కోర్టు,అవసరమైతే జైలు వెలుపల వైద్య సదుపాయం కూడా ఇవ్వాలని సూచించింది.ఇది మిథున్ ఆరోగ్య పరిరక్షణకు అనుకూలంగా మారనుంది.కుటుంబ,న్యాయవాదుల పరంగా కూడా వెసులుబాటు మిథున్ రెడ్డికి వారంలో మూడుసార్లు న్యాయవాదులను కలుసుకునే అవకాశం కల్పించనుంది కోర్టు.అలాగే కుటుంబ సభ్యులతో వారంలో రెండుసార్లుములాఖత్‌కు అనుమతి ఇచ్చింది.కోర్టు ఆదేశాల వల్ల మిథున్‌కు స్వల్పంగా ఊరట లభించినా, కేసు విచారణ ఇంకా కొనసాగుతోంది. సిట్ నుంచి మరిన్ని వివరాలు బయటపడే అవకాశం ఉండడంతో, రాజకీయంగా ఇది ఇంకా పెద్ద కేసుగానే ఉన్నది.

## నకిలీ మద్యం ముఠా పట్టివేత

### .36 మంది అరెస్టు, 2200 లీటర్ల అక్రమ స్పిరిట్ స్వాధీనం
### .అనుమానాస్పద విచారణలో తీవ్రమైన ముప్పు
### .పలుమార్లు నకిలీ మద్యం నిర్మూలనపై పూర్తిస్థాయి చర్యలు

**జూలై23,విజయవాడ:**నకిలీ మద్యంవ్యాప్తిని అడ్డుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక దాడుల ఫలితంగా భారీవిజయం నమోదు అయ్యింది. ఆధునీకరించిన నిఘా వ్యవస్థ, డేటా విశ్లేషణ ఆధారంగా చేపట్టిన చర్యల్లో ముప్పై ఆరు మందిని అరెస్టు చేయడంతో పాటు రెండు వేల రెండు వందల ముప్పది రెండు లీటర్లకు పైగా అక్రమ స్పిరిట్, నకిలీ మద్యం బాటిళ్లు, లేబుళ్లు, ప్యాకింగ్ సామ గ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం ప్రధానంగా ప్రజారోగ్యం, నాణ్యమైన మద్యం సరఫరాపై దృష్టి సారించగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలుమార్లు నకిలీ మద్యం నిర్మూలనపై పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనుమానాస్పద ఈ నేపథ్యంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ మీనా ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిఘా చర్యలు చేపట్టారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డేటా ఆధారంగా స్పిరిట్ వినియోగంలోఅనుమానాస్పద మార్పులను గుర్తించి ప్రత్యేక దాడులు నిర్వహించారు.జూన్ నెల 23 తేదీ నుంచి జూలై 22వ తేదీ వరకు కోరింగిపాలెం,పశ్చిమ గోదావరి, అనకాపల్లి,బాపట్ల, నెల్లూరు జిల్లాల్లో దాడులు జరిగాయి.నకిలీ మద్యం తయారీకి ఉపయోగించే ఖాళీ బాటిళ్లు,సీలింగ్ యంత్రాలు,లేబుళ్లు, మిషన్లు స్వాధీనం చేసుకోవటం జరిగింది.తెలంగాణ రాష్ట్రం,మేడ్చల్ జిల్లాలో ఉన్న కృష్ణ ఫార్మా కంపెనీ ఈముఠా కు మూలంగా గుర్తించబడింది. విచారణలో కరోనా మహమ్మారి సమయంలో తాత్కాలికంగా మంజూరైన అనుమతిని



దుర్వినియోగం చేస్తూ, స్పిరిట్ను హ్యాండ్ రబ్ పేరుతో డెనేచర్ చేయకుండా నేరుగా నకిలీ మద్యం తయారీదారులకు పంపినట్లు విచారణలో తేలింది. కంపెనీ యజమాని మల్లికార్జున రావు నేరాన్ని ఒప్పుకున్నాడు. అతడు రుత్తల శ్రీనివాస్ అలియాస్ అబ్దుల్ కలాం, చరణ్జీత్ సింగ్ సెథీలకు స్పిరిట్ సరఫరా చేసినట్లు అధికారుల విచారణలో వెల్లడైంది.ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ఇచ్చిన సమాచారంతో తెలంగాణ ఎక్సైజ్ అధికారులు స్పందించి, సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో జూలై 21 వ తేదీన ఎనిమిది వందల లీటర్ల స్పిరిట్, నకిలీ లేబుళ్లు, ఖాళీ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.తీవ్రమైన ముప్పు ముంబయిలోని సరఫరాదారుల నుంచి తెచ్చిన ఖాళీ బాటిళ్లు, బ్రాండ్ లేబుళ్లు కూడా నిందితుల వద్ద లభించాయి. డెనేచర్ చేయని స్పిరిట్ను నేరుగా మద్యం తయారీలో వాడటం వల్ల ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కమిషనర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ, నిఘా వ్యవస్థను ఆధునీకరించి, డేటా ఆధారంగా చర్యలు చేపట్టడం వల్లే ఈ ముఠాను ఛేదించగలిగామని తెలిపారు. ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ, ప్రతి నేరంలో భాగమైన వ్యక్తిని గుర్తించి శిక్షించడానికి శాఖ పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని అన్నారు.శిక్షించే ప్రక్రియ నిఘా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, భవిష్యత్తులో ఇటువంటి ముఠాలకు రాష్ట్రంలో తావు ఉండదని స్పష్టం చేశారు. కృష్ణ ఫార్మా కంపెనీ లైసెన్సు రద్దు చేయాలని తెలంగాణ అధికారులను ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ కోరనుంది. అంతర్రాష్ట్ర సమన్వయంతో మిగిలిన నిందితులను గుర్తించి శిక్షించే ప్రక్రియ కొనసాగుతుంది.నకిలీ మద్యం వ్యాపా >>2

## ఆదాయపు పన్ను ఫైలింగ్ పై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఎపి ట్రాన్స్ కో



**జూలై23,విజయవాడ:** విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆదాయపు పన్ను ఫైలింగ్ పై అవగాహన కల్పించడం ద్వారా సంస్థకు సమగ్ర ప్రయోజనం కలగడం తో పాటు, ఉద్యోగుల వ్యక్తిగత ఆర్థికబాధ్యతల్లో స్పష్టత పెరుగుతుందని ఏపీ ట్రాన్స్కో డైరెక్టర్ (ఫైనాన్స్) ఎన్.వి.రమణ మూర్తి పేర్కొన్నారు.మంగళవారం విజయవాడలోని విద్యుత్ సౌధ లో నిర్వహించిన ఈ అవగాహనా కార్యక్రమంలో ఉద్యోగులకు టాక్స్ ఫైలింగ్ ప్రాసెస్,కీలక సమాచారం,లాభాలు,తప్పక పాటించాల్సిన నిబంధనలు తదితర అంశాలపై జాయింట్ కమీషనర్ ఇన్కమ్ టాక్స్ అభినయ, ఇన్కమ్ టాక్స్ డిప్యూటీ కమిషనర్లు డాక్టర్ టీ.సవీష్ వర్మ ప్రేమ్ కుమార్,ఐఆర్ఎస్ సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కో ఎస్ఏ సిసిఏ వీ.డి.సర్వేశ్వర రావు, ఎస్ఏ సిసిఏ కె.వి.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.ఆర్థిక పరిజ్ఞాన పెంపుకోసం అవగాహనా కార్యక్రమం ఈ తరహా అవగాహనా కార్యక్రమాలు ఉద్యోగుల ఆర్థిక పరిజ్ఞానాన్నిపెంపొందించడంలో సహాయపడతాయని, ముందుగానే పన్నుల ఫైలింగ్ పూర్తి చేయడం ద్వారా లెక్కల లోపాలు నివారించగలమని డైరెక్టర్ ఫైనాన్స్ అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా డా.సవీష్‌వర్మ ఏ పీ ట్రాన్స్కో కు సంబంధించి సెక్షన్ 192, 1948,1941,1948,194,1 నుండి అమల్లోకి వచ్చిన తాజా మార్పులపై వివరించారు. టిడిఎస్ చెల్లింపు,రిటర్న్ ఫైలింగ్ మరియు సర్టిఫికెట్ల జారీ వాయిదా వేయడం వల్ల ఎదురయ్యే వడ్డీ,జరిమానా,శిక్షలపై ఉద్యోగులను అప్రమత్తం చేశారు.సాధారణంగా జరిగే తప్పిదాలు (సెక్షన్ కోడ్లు, చలాన్ వివరాల పొరపాట్లు)నివారించేందుకు చాలన్ చెక్కు,సాఫ్ట్వేర్ టూల్స్ ఉపయోగించుకోవాలని సూచించారు.ప్రేమ కుమార్ 2024-25కి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్ ప్రాముఖ్యతను వివరించారు.ఫైలింగ్ కేవలం చట్టబద్ధ విధినే కాకుండా,రిఫండ్లు పొందడం, ఆర్థిక పారదర్శకత కోసం అవసరమని చెప్పారు.ఆచా ఫారాలఅనుసంధానం, పాత మరియు కొత్త పన్ను విధానాల మధ్య తేడాలు, సెక్షన్ 87 కింద రూ. 75,000/ వరకు రీఫండ్,మరియు తప్పిద దావాలపై శాఖ చర్యలు వంటి అంశాలపై కూడా వివరంగా చర్చ జరిగింది.ఏపీ ట్రాన్స్కో డిప్యూటీ సిసిఏ బీ.నాగరాజు,డిప్యూటీ సిసిఏ పీ.బీ.కె.శర్మ,విద్యుత్ సౌధలో పనిచేస్తున్న సిబ్బంది తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగులు వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## శబరి ఎక్స్ ప్రెస్ సూపర్ ఫాస్ట్ గా అప్గ్రేడ్




**జూలై23,గుంతకల్లురైల్వే:** రైలునెంబర్లు, వేళల్లో మార్పులు సెప్టెంబరు 29నుంచి వర్తింపు సీమాంధ్ర సికింద్రాబాద్ తిరువనంతపు్నం-మీదుగా సికింద్రాబాద్ మధ్య తిరిగే శబరీ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబరు 29 నుంచి సూపర్ ఫాస్ట్ అప్గ్రేడ్ చేయడంతో పాటు రైలు నెంబర్లను సైతం మార్పులు చేసి నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి.తిరువనంతపురంనుంచిసికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20630 శబరీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ సెప్టెంబరు 29 నుంచి ప్రతిరోజు ఉదయం6.45 గంటలకు తిరువనంతపురం నుంచి బయలుదేరిమరుసటిరోజు ఉదయం 11గంటలకు సికింద్రాబాద్ చేరు >>2

## ఏపి నుంచి వారానికి 1,194 విమానాల రాకపోకలు

**జూలై23,విజయవాడ:** రాజ్యసభలో వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రస్తుతం వారానికి 1,194 విమానాలు రాకపోకలు సాగిస్తున్నట్లు కేంద్ర విమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. రాజ్యసభలో టిడిపి సభ్యుడు బీద మస్తాన్రావు అడిగిన ప్రశ్నకు ఈ మేరకు బదులిచ్చారు. రాష్ట్రంలో 2021లో ఓర్వకల్లు విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిందని,ప్రస్తుతం భోగాపురం విమానాశ్రయ నిర్మాణం పురోగతిలో ఉందన్నారు. గతదర్తి విమానాశయం నిర్మాణం కోసం 2018లో కుదుర్చుకున్న కన్సెషన్ అగ్రిమెంట్ను ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని పేర్కొన్నారు.2008 గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్ట్స్ పాలసీ ప్రకారం ఈ ప్రాజెక్ట్ను అమలు చేయాలంటే కొత్త ఎయిర్‌పోర్టు డెవలపన్ను ఎంచుకోవడంతో పాటు భూసేకరణ,చట్టబద్ధమైన అనుమతులు,ఆర్థికవనరులను సమకూర్చుకోవాల్సి ఉంటుందన్నారు.కుప్పంలో గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్ట్ అభివృద్ధికి అసవరమైన స్థలానుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం గత



జూన్లో ధరఖాస్తు పంపిందని చెప్పారు.భద్రతా నిబంధనల్లో ఉడాన్5.50 అరకు,గండికోట, కాకినాడ,కోనసీమ,లంబసింగ్,నర్సా పూర్,ప్రకాశం బ్యారేజీ,రుషికొండ,శ్రీశైలం,తిరుపతి,నాగార్జునసాగర్ ల నుంచి సీప్లేన నిర్వహణక అవసరమైన బిడ్డింగ్ల దాకలు చేసుకోవాడానికి వీలుగాఎయిర్లైన్ ఆపరేటర్లకు లెటర్ ఆఫ్ ఇండెం ట్(ఎల్ఎఐ)లు జారీ చేసినట్లు వైకాపా సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. సీ ప్లేన్ల నిర్వహణకోసం డిజీసీ ఏభద్రతా నిబంధనల్లో సవరణలు చేసిందని,దీనిప్రకారం శిక్షణావసరాలు,అనుమతుల ప్రక్రియ,స్థలం ఎంపిక >>2

## శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయాల నిర్మాణానికి నిధులు పెంపు

>> మార్పులు శ్రీవాణి ట్రస్ట్లో ప్రస్తుతం ఉన్న నిబంధనలను పునఃసమీక్షించి 10 లక్షలు రూపాయలకు బదులు మూడు కేటగిరీల్లో 10లక్షలు రూపాయలు, 15లక్షలు, 20లక్షల రూపాయలుగా నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు ఒకే కేటగిరి క్రింద చెల్లించే 10లక్షల రూపాయల్లో మార్పుచేశారు. సనాతనధర్మాన్ని జనంలోకి తీసుకెళ్ళేందుకు ఆలయాల నిర్మాణాలు పునాదుల్లాంటివని, ఆలయాల నిర్మాణాలతో దైవచింతన, ఆధ్యాత్మికత, సేవాభావం సమభావంతో మానవ సంబంధాలు పెరుగుతాయని బోర్డు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇప్పటికే సమరసత సేవా ఫౌండేషన్, దేవాదాయశాఖ సంయుక్తంగా నిర్మిత మవుతున్న ఆలయాల ప్రస్తుత స్థితి, జీర్ణోద్ధారణ పనులు ఏ దశలో ఉన్నాయోనని కూడా చర్చించారు. రాష్ట్రదేవాదాయశాఖ ఆదేశాలతో శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ వెనుక బడిన ప్రాంతాల్లో నిర్మించే శ్రీవారి ఆలయాలు భజన మందిరాలకు నిధులు చెల్లించేందుకు ఈ మూడు కేటగిరీలు దోహదపడుతాయి.ఇప్పటి వరకు నిర్మించిన 320 ఆలయాలకు 79.82లక్షల రూపాయలతో మైక్సెట్లను ఉచితంగా అందించేందుకు నిర్ణయించారు.విదేశాల్లో ఆలయ నిర్మాణాలకు సబ్కమిటీ వివిధ దేశా ల్లోనూ ఆలయాలను నిర్మించాలని ఇందుకు సబ్కమిటీ ఏర్పాటుచేయాలని ఆమోదించారు. తిరుమలలో పాతబడిన పురాతన విశ్రాంతి భవనాలు, కాటేజీలను ఐఐటి నిపుణుల సూచన లతో తొలగించి ఆ స్థానంలో పునఃనిర్మాణం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమల విజన్ 2047 అమలులో వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండేగాక విదేశాల నుండి విచ్చేస్తున్న భక్తులకు వసతి, దర్శన సదుపాయాలు మరింత సులభం చేయడానికి వీలుగా అలిపిరి వద్ద బేస్ క్యాంపు ఏర్పాటుకు టిటిడి బోర్డు నిర్ణయించింది. భక్తులకు వసతి సౌకర్యంతో బాటు దర్శన టిక్కెట్లు, టోకెన్లు జారీచేసే కౌంటర్ల ఏర్పాటు చేయాలని ఆలోచనకు శ్రీకారం చుట్టనున్నారు. ఆధ్యాత్మిక, ఆహ్లాద వాతావరణం నెలకొల్పేలా చూడనున్నారు. ఈ బోర్డు సమావేశంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, వీరబ్రహ్మం, బోర్డుసభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, సి. దివాకరరెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సుచిత్ర ఎల్లా, శాంతారాం. జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎన్. నర్సిరెడ్డి, జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి,మునికోటేశ్వర రావు,దర్శన్,టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్, కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,సిపిఆర్ ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం ముఠా పట్టివేత

>> రాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ ఆపరేషన్తో ప్రజలకు నాణ్యమైన మద్యం అందే మార్గం సుగమం అయింది. నిబంధనలు పాటించే మద్యం వ్యాపారానికి భరోసా పెరి గింది. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలను మరింత వేగవంతం చేసింది.


## ఏపి నుంచి వారానికి 1,194 విమానాల రాకపోకలు

>> రాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ ఆపరేషన్తో ప్రజలకు నాణ్యమైన మద్యం అందే మార్గం సుగమం అయింది. నిబంధనలు పాటించే మద్యం వ్యాపారానికి భరోసా పెరి గింది. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలను మరింత వేగవంతం చేసింది.

## శబరి ఎక్స్ ప్రెస్ సూపర్ ఫాస్ట్ గా అప్గ్రేడ్

>> కుంటుంది.సికింద్రాబాద్ నుండి తిరువనంతపురం వరకు శబరీ ఎక్స్ప్రెస్ పూర్తి మార్గ వివరాలు తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి తిరువనంతపురం వెళ్లే నెంబర్ 20629 శబరీ సూపర్ ఫాస్ట్ సెప్టెంబరు 29 మధ్యాహ్నం 2. 25 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 6.20గంటలకు తిరువనంతపురం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో తెలుగు రాష్ట్రాల్లో చిత్తూరు, తిరుపతి, రేణిగుంట, గూడూరు, నెల్లూరు, సింగరాయకొండ, ఒంగోలు, చీరాల, బాపట్ల, నిడుబ్రోలు, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ, చర్లపల్లి స్టేషన్లలో నిలుస్తాయి.

# గడ్చిరోలి పై అర్బన్ నక్సల్స్ దుష్ప్రచారం




**జూలై23,గడ్చిరోలి:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ విదేశీ నిధులతో గడ్చిరౌలిపై అర్బన్ నక్సల్స్ దుష్ప్రచారం చేస్తున్నారని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి దూరం చేస్తున్నారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆరోపించారు.లాయిడ్స్ అండ్ ఎనర్జీ లిమిటెట్ సంస్థ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గడ్చిరోలి జిల్లాలో జరిగిన వేర్వేరు ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు.గడ్చిరోలిలో నక్సలిజం తగ్గుతోందని, ప్రస్తుతం కొంతమంది నక్సలైట్లు మాత్రమే ఉన్నారని,వాళ్లను వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు అని, ఇక్కడి అడువుల్లో వాళ్ళు ఉన్నారని ఆయన అన్నారు. హింసను వీడాలని నక్సలైట్లకు విజప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఫడ్నవీస్ తెలిపారు.ప్రధాన జీవనస్రవంతిలో కలవాలని కోరుతున్నట్లు తెలిపారు.నక్సలైట్స్ తగ్గుదల మధ్య అర్బన్ నక్సల్స్ పెరుగుదల అయితే తుపాకీ పట్టుకుని తిరిగే నక్సలైట్లు తగ్గుతున్న దశలో.అర్బన్ నక్సల్స్ సంఖ్య పెరుగుతోందని సిఎం ఫడ్నవీస్ పేర్కొన్నారు. అర్బన్ నక్సల్స్ పట్ల అలర్ట్ ఉండాలని, వాళ్లు తప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్నారని, గడ్చిరోలిలో స్టీల్ ప్లాంట్ కోసం శంకుస్థాపన చేయగా,మరుసటి రోజే సోషల్ మీడియాలో దుష్ప్రచారం మొదలుపెట్టారని, గిరిజనులను చంపుతున్నారని ప్రచారం చేస్తున్నట్లు సిఎం ఆరోపించారు.భారీ స్థాయిలో అడవుల్ని నరికివేస్తున్నట్లు ప్రచారంచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తుంటే.ఎలా వ్యతిరేక ప్రచారంచే పడుతున్నారని ఆయన అడిగారు.మహారాష్ట్ర కు సంబంధం లేని వ్యక్తులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని,ఇద్దరు కోల్కతాలో ఉన్నారని,మరో ఇద్దరు బెంగళూరులో ఉన్నారని,వాళ్లు విదేశీ నిధులతో.సోషల్ మీడియా పోస్టులతో ప్రజల్ని రెచ్చగొడుతున్నారని సిఎం ఫడ్నవీస్ పేర్కొన్నారు.అబద్ధాలు చెబుతూ అర్బన్ నక్సల్స్ గడ్చిరౌలిని అభివృద్ధికి దూరం చేస్తున్నారని ఆయన తెలిపారు.గడ్చిరోలి వాతావరణం? భారత ద్వీపకల్పం మధ్యలో,బంగాళాఖాతం మరియు అరేబియా సముద్రం నుండి దూరంగా ఉన్న గడ్చిరోలి ఉష్ణమండల తడి మరియు పొడి వాతావరణాన్ని కలిగి ఉంటుంది, సంవత్సరంలో ఎక్కువ భాగం పొడి పరిస్థితులు ఉంటాయి. బేరార్.ఇది దాదాపు 1,000 మిమీ (39 అంగుళాలు) వార్షిక వర్షపాతం పొందుతుంది, దాదాపు పూర్తిగా జూన్ మరియు సెప్టెంబర్ మధ్య రుతుపవనాల వర్షాల ద్వారా వస్తుంది.

## కన్న కూతురిని కర్కశంగా కొట్టిన తండ్రి.. ఎందుకు ?

**జూలై23,భద్రాద్రి కొత్తగూడెం** జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో మానవత్వం మరిచిన తండ్రి అకృత్యం వెలుగులోకి వచ్చింది. కన్న తండ్రే తన కూతురిని పదే పదే కాలుతో తన్నుతూ శారీరకంగా,




మానసికంగా హింసించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ దారుణ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.ఐటీసీ లో పనిచేస్తున్న వ్యక్తి తన మైనర్ బాలికను ఇంట్లోని చిన్న కారణాలకే కోపంతో తన్నడం ప్రారంభించాడు. తండ్రి ఈ చర్యలతో బాలిక భయభ్రాంతులకు లోనైంది. తండ్రి తీరుతో ఆ బాలిక తీవ్ర మానసిక ఆందోళనకు గురైంది. ఈ విషయాన్ని గమనించిన తల్లి చైల్డ్ హెల్ప్లైన్ 1098కి ఫిర్యాదు చేయడం ద్వారా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.తల్లి ఫిర్యాదు మేరకు స్పందించిన ఐసీడీఎస్ అధికారులు వెంటనే స్పందించి సూపర్వైజర్ సక్కుబాయి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. బాలిక పరిస్థితిని పరిశీలించిన అధికారులు, తండ్రి చర్యలు మానవత్వ విరుద్ధమని గుర్తించారు. తదుపరి చర్యలతో సారపాక పోలీస్ స్టేషన్లో తండ్రిపై కేసు నమోదు చేయించారు.పిల్లలు ఎంతో భరోసాతో ఎదగాల్సిన వయసులో బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు వాస్తవంగా సాధికారతకు దోహదపడతాయా? అనే ప్రశ్నను ఈ ఘటన మళ్లీ ముందుకు తెస్తోంది. మైనర్ బాలికలపై శారీరక హింస, మానసిక ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో సామాజిక అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉంది.ఇలాంటి ఘటనలు మానవ సంబంధాల్లోని నమ్మకాన్ని దిగజార్చేలా ఉంటాయి. కుటుంబంలో ఉండే పిల్లలు ఎంతో భరోసాతో ఎదగాల్సిన వయసులో భయంతో బతకడం శోచనీయం. తల్లిదండ్రులు తమ కోపాన్ని పిల్లలపై చూపకూడదని, అటువంటి వాతావరణం వారిపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## బ్యాంకుల రుణమాఫీలో రూ.లక్ష కోట్ల అవినీతి



**జూలై23,కడప:**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్స రాలలో రూ.14.50లక్షల కోట్లలు నాన్ పెర్ఫార్మింగ్ అసెట్ (ఎన్పిఏ) బ్యాంకుల ద్వారా రుణమాఫీ చేసిందని, అందులో పది శాతం కమిషన్ తీసుకుని లక్ష కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ ఆరోపించారు. సోమవారం కడప వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో,ఎవరెవరికి ఎంత రుణమాఫీ చేశారో వివరాలతో కూడిన జాబితాను వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.లక్షల ఎకరాలకు నీరు అందుతుందన్నారు లక్షకోట్ల రూపాయల అవినీతి పైసిబిఐ,ఈడిద్వారా విచారణ జరిపించాలన్నారు. అమరావతిలో నీటిపై చంద్రబాబునాయుడు రాజధాని నిర్మిస్తున్నారని, ప్రయత్నాన్ని విరమించు కోవాలన్నారు.అమరావతిలో ఎక్కడ తనకు దేవతలు కనిపించడం లేదని,కర్రతుమ్మ చెటు మాత్రమే కనిపిస్తున్నాయన్నారు.అమరావతిలోఅంతర్జాతీయ విమానాశ్రయంఅవసరం లేదన్నారు.రాజధాని విషయంలో రాష్ట్రంలోని 20జిల్లాల ప్రజల్లో అసంతృప్తి ఉందన్నారు.విషయంలో రాజధాని విషయంలో పునరాలోచించు కోవాలన్నారు.రాయలసీమలో రూ.25వేల కోట్లు ఖర్చు చేస్తే 25లక్షల ఎకరాలకు నీరు అందుతుందన్నారు.పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేశాక గోదావరినీళ్లు,బనకచర్ల గురించి ఆలోచిస్తే బాగుంటుందన్నారు.

## కలర్ఫుల్ కొబ్బరి లడ్డూ



**కావలసినవి:**కొబ్బరితురుము- 1,కప్పుకండెన్స్డ్ మిల్క్-కప్పు, యాలకుల పొడి-టీస్పూన్ పాలు - 2 టేబుల్ స్పూన్లు,ఆరెంజ్ ఫుడ్ కలర్ - తగినంత,పచ్చ ఫుడ్ కలర్ - తగినంత.

**తయారీవిధానం:**పావుకప్పు కొబ్బరి తురుమును పక్కన పెట్టు కోవాలి.మిగిలిన కొబ్బరి తురుము,కండెన్స్డ్ మిల్యాలకుల పొడిని మందపాటి గిన్నెలో వేసి వేడి చేయాలి. తక్కువ మంట మీద కలుపుతూ ఐదు నిమిషాలు ఉడికించాలి.పాలు పోసి మరికాసేపు ఉంచిన తర్వాత చల్లార్చాలి. ఈ మిశ్రమను మూడు సమాన భాగాలు చేయాలి. ఒక భాగంలో ఆరెంజ్, మరో భాగంలో పచ్చ రంగు ఫుడ్ కలర్ వేసి బాగా కలపాలి. చల్లారిన తర్వాత మూడు రంగుల లడ్డులను చుట్టు కోవాలి. ప్లేటులో మొందుగా ఆరెంజ్, తర్వాత తెలుపు, చివరగా పచ్చరంగు లడ్డూలను అమర్చాలి. మూడు రంగుల లడ్డూలు చూడ ముచ్చటగా భలే ఉంటాయి.

# అనిల్ మెడకు బిగుస్తున్న ఉచ్చు.. ఏ క్షణమైనా అరెస్టు!



**జూలై23,కూటమి ప్రభుత్వం** అధికారంలో వచ్చాక వైసీపీ నేతలను టార్గెట్ చేస్తున్నది.కూటమి ప్రభుత్వం పూర్తిగా రివెంజ్ పాలన సాగిస్తున్నట్లుగా,వరుసగా జరుగుతున్న పరిణామాలను బట్టి గ్రహించవచ్చు. మాజీసిఎం జగన్మోహన్రెడ్డి పాలనలో పలు అక్రమాలు, కుంభకోణాలు,జరిగాయని వరుస కేసులను నమోదు చేస్తున్నారు. అక్రమ మైనింగ్ కేసులో అరెస్టు అయిన మాజీమంత్రి కాకాని గోవర్ధన్రెడ్డి రెండునెలలుగా,జైలులోనే ఉన్నారు. ఆయనపై పదికి పైగా కేసులు నమోదవడంతో వైసీపీ నేతలను కేసులు వెంటాడుతున్నాయి. అక్రమ తవ్వకాల కేసులో అరెస్ట్,అయిన శ్రీకాంత్రెడ్డి ఇచ్చిన సమాచారంతో ఇప్పుడు మాజీ మంత్రి అనిల్కు ఉచ్చుబిగిస్తుంది. క్వార్జ్ కేసులో అనిల్కుమార్ అనుచరుడు,శ్రీకాంత్రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని నుంచి మరింత సమాచారం రాబట్టారు.అతని వాంగ్మూలంలో సంచలన విషయాలు,వెలుగులోకి వచ్చాయి.అనిల్కుమార్ యాదవ్, కాకాణి గోవర్ధన్రెడ్డితో తనకు వ్వ్యాపార లావాదేవీలు ఉన్నాయని శ్రీకాంత్రెడ్డి అంగీకరించినట్లు,పోలీసులు తెలిపారు.లీజు గడువు ముగిసినా క్వార్జ్ తీశారు.2023 ఆగస్టు నుంచి క్వార్జ్ వ్యాపారం సాగింది.లీజు గడువు ముగిసినా రుస్తుం మైన్ నుంచి క్వార్జ్ తీశారు. వాకాటి శివారెడ్డి, వాకాటి శ్రీనివాసరెడ్డి క్వారీ పనులు చూసుకున్నారు. పర్యవేక్షించినందుకు తనకు టన్నుకు వెయ్యి రూపాయలు ఇచ్చేవాళ్లని శ్రీకాంత్రెడ్డి వాంగ్మూలం,ఇచ్చారు. క్వార్ట్జ్ డంప్ చేసిన పొలం యజమాని శశిధర్రెడ్డిని ఎకరాకు 25వేల చొప్పున ఇచ్చేలా ఒప్పందం జరిగిందన్నారు. ఇందులోఅనిలియాదవ్ భాగస్వామిగా ఉన్నారని శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు.ఏ క్షణమైనా అనిల్యాదవ్ అరెస్టు?శ్రీకాంత్రెడ్డి ఇచ్చిన ఈ వాంగ్మూలంతో మాజీమంత్రి అనిల్ పాత్ర స్పష్టంగా ఉందని అధికారులు గుర్తించారు. అనిల్ను ఎప్పుడైనా అరెస్ట్,చేయొచ్చనే ప్రచారం జరుగుతుంది. అయితే మేజిస్ట్రేట్ ఎదుట శ్రీకాంత్రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనం రేపుతున్నాయి. పోలీసులు,తనతో బలవంతంగా సంతకాలు చేయించారని ఆయన ఆరోపించారు. రిమాండ్ రిపోర్ట్లో ఏముందో తనకు తెలియదని కూడా శ్రీకాంత్రెడ్డి వెల్లడించారు.వల్లభనేని వంశీపై పలు కేసులు వైసీపీ నేత వల్లభనేని వంశీపై పలు కేసులు నమోదు చేసి, జైల్లో పెట్టిన విషయం తెలిసిందే. పోసాని మురళీకృష్ణను కూడా డిప్యూటీ సీఎం,పవన్కళ్యాన్ పై అనుచిత వ్యాఖ్యలతో ఆయనపై కేసులు నమోదు చేశారు. దీనితో ఆయన రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్నారు.


## విద్యుత్ కార్మికులకు అన్యాయం చేస్తారా!

**జూలై23,విజయవాడ:** సిపిఐ రామకృష్ణ విద్యుత్ రంగ సమస్యలపై యాజమాన్యం ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ కె రామకృష్ణ ఆరోపించారు. ఈ రంగాన్ని అదానీకి కట్టబెట్టి కార్మికుల పొట్టగొండతారా అని ప్రశ్నించారు.విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చేస్తున్నారు. వారి సీపీఐ సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కార్మి కులకు న్యాయం జరిగేవరకు పోరాడతామని చెప్పారు.నిబంధనలు ఏపీ ఎలక్ట్రికల్ స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షుడు బి.రామలింగారెడ్డిమాట్లాడుతూ, జేఎల్ఎం గ్రేడ్2 ఉద్యోగులకు సర్వీస్ సిబంధనల్లో వివక్ష తొలగించి,అందరికీ సమానమైన ఏపీఎస్ఈబీ నిబంధనలు అమలు చేయాలని ఏఎల్ఎంలుగా పదోన్నతులు



కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నా శివయ్య,గ్రామ,వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయీస్ అసోసియేషణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.మల్లిఖార్జునరెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్ తదితరులు మాట్లాడారు.

## కర్ణాటకలో ఈనెల 25న రాష్ట్రవ్యాప్త బంద్



**జూలై23,పొరుగున ఉన్న కర్ణాటక** రాష్ట్రంలో జీఎస్టీ శాఖ చర్యలకు వ్యాపారులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చిరు వ్యాపారులు, ముఖ్యంగా బేకరీలు, చాయ్ షాపులు నిర్వహిస్తున్నవారు జీఎస్టీ అధికారులు పంపిన నోటీసులను నిరసిస్తూ పాలు,టీ,కాఫీ అమ్మకాలను నిలిపివేశారు. వీరు తమ దుకాణాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారుల ప్రకారం, వారిపై అనవసరంగా పన్ను కట్టుబాట్లు విధిస్తున్నారని, స్వల్ప వ్యాపారాల్లో కూడా నిబంధనలను గట్టిగా అమలు చేయడాన్ని వారు నిరసిస్తున్నారు. ప్రత్యేకంగా, వారు బ్లాక్ టీ మరియు బ్లాక్ కాఫీ మాత్రమే విక్రయిస్తున్నారు. పాల వాడకం ఉన్న అన్ని పానీయాలు, ఐటమ్స్ను తాత్కాలికంగా నిలిపివేశారు. ఇది కర్ణాటకలోని పలు పట్టణాల్లో ప్రజల దైనందిన జీవితాన్ని ప్రభావితం చేస్తోంది.మరింత ఉధృతం ఇప్పటికే చాలామంది స్మాల్ ట్రేడర్స్ యూపీఐ చెల్లింపులను కూడా నిలిపివేశారు. కేవలం క్యాష్ ట్రాన్సాక్షన్స్ మాత్రమే చేస్తున్నారు. జీఎస్టీ అధికారులు తమను లక్ష్యంగా చేసుకుని నోటీసులు పంపిస్తున్నారంటూ చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. జీఎస్టీ అధికారులు తమకు ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం దిగొచ్చింది. చిరు వ్యాపారులకు సంబంధించిన ప్రతినిధులను చర్చలకు పిలిచింది. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సీఎం సిద్ధరామయ్య తన ఇంట్లోనే స్మాల్ ట్రేడర్స్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ ఈ చర్చలు విఫలమై, జీఎస్టీ నోటీసులను వెనక్కి తీసుకోకపోతే ఈ నెల 25న రాష్ట్రవ్యాప్త బంద్ నిర్వహిస్తామని చిరువ్యాపారులు హెచ్చరించారు. కాగా 2021 నుంచి 2024 ఆర్థిక సంవత్సరాల మధ్య జరిగిన యూపీఐ,డిజిటల్ పేమెంట్స్ఆధారంగా జీఎస్టీ విభాగం స్పెషల్ డ్రైవ్ చేపడుతోంది.ఆ డ్రైవ్లో భాగంగా సేవల విభాగంలో ఆన్లైన్ పేమెంట్స్ విలువ రూ.20 లక్షలలుదాటితే,వస్తువుల విభాగంలో పేమెంట్స్ రూ.40లక్షలు దాటితేఅధికారులు చిరువ్యాపారులకు నోటీసులు జారీ చేస్తున్నారు. దాంతో స్మాల్ ట్రేడర్స్ అంతా ఒక్కటై నిరసన చేస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలకు మొదలైన కసరత్తు




**జూలై23,జగదీప్ ధన్కడ్** రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి.అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్ను వెల్లడించనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఎన్నికల సంఘం బిజీ అయిపోయింది. ఈసీ కసరత్తు ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది.ధనఖడ్ రాజీనామాతో ఉపరాష్ట్రపతి ఎన్నికలకు రంగం సిద్ధం ఈ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది. అనారోగ్య కారణాలతో తాను ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని పేర్కొంటూ జగదీప్ ధన్కడ్ గత సోమవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపతముర్ముకు తన రాజీనామా పంపారు. నిన్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపారు. అనంతరం కేంద్ర హోంశాఖకు పంపారు. కేంద్ర హోంశాఖ ఉపరాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన విషయాన్ని పార్లమెంట్ ఉభయసభలకు సభాధ్యక్షుల ద్వారా తెలియజేసింది. నితీశ్ను తప్పించే కుట్ర: ఆర్జేడీ బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్కుమారు అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే మార్చేందుకు వీలుగా ధనఖడ్లో భాజపా రాజీనామా చేయించిందని ప్రతిపక్ష ఆర్జేడీ ఆరోపించింది. నితీశు తప్పించి సొంతపార్టీ వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేయాలని జీజేపీ ఎదురుచూస్తోందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఖాయం కావడంతో వారిలో నిరాశ పెరిగిపోయిందని ఆర్జేడీ పేర్కొంది. ధనఖడ్ మాత్రం తన అనారోగ్య కారణాలతోనే పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రపతి ఆయన రాజీనామాను వెంటనే ఆమోదించడం కొస వెరుపు.

## బిజెపి బిసి నేతలు రిజర్వేషన్ పై నోరు విప్పాలి

**జూలై23,హైదరాబాద్:** తెలంగాణలో విద్య, ఉద్యోగం, రాజకీయ అవకాశాలు పెంపొందించడానికి బిసిలకు 42శాతం రిజర్వేషన్ పెంపు కోసం బిజెపి హైకమాండ్పై ఒత్తిడి తీసుకొచ్చి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి ఆ పార్టీ బిసి నేతలు నోరు విప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఎల్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు వైఖరీలో బిసి రిజర్వేషన్ వ్యతిరేకంగా కనిపిస్తున్నదని అన్నారు. రాంచంద్రరావు బిసి రిజర్వేషన్లను ఆహ్వానిస్తున్నామని రాష్ట్రంలో చెపుతూ ఢిల్లీ వెళ్లగానే మాట మారుస్తున్నాడని ఆరోపించారు. బిసి రిజర్వేషన్ లపైన మా రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని పశ్నించే నైతిక హక్కు బిజెపి కి లేదని ఆయన అన్నారు.బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి: ఆది శ్రీనివాస్ బిసి రిజర్వేషన్ల పైన మా చిత్తశుద్దిని మేం నిరూపించుకున్నామని.42 శాతం రిజర్వేషన్ల కోసం పకడ్బందీగా కులగణన చేశామని మంత్రి వర్గంలో ఆమోదించామని అసెంబ్లీలో చట్టం చేశాం గవ ర్నర్ దగ్గర నివేదించామని ఆది శ్రీనివాస్ వివరించారు. 9వ షెడ్యూల్ లో చేర్చాల్సింది కేంద్ర ప్రభుత్వమే అన్నారు. 9వ షెడ్యూల్ లో చేర్చాలని మేం జంతర్ మంతర్ దగ్గర ఇప్పటికే ధర్నా చేశామని కూడా గుర్తుచేశారు. పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించాంమని ఇప్పుడు బిసి రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా పనిచేస్తే మేం సహించం అని ఆది హెచ్చరించారు. రామచంద్రరావు కూడా ప్రధాని మోదీ, పార్టీ అధ్యక్షుడు నడ్డా ను రిజర్వేషన్లపై నిలదీయాలని ఆదిశ్రీనివాస్ హితవు చెప్పారు. సొంత పార్టీని ఒప్పించుకోవడం చేతకాక మా పైన విమర్శలు చేస్తే సరిపోదని అన్నారు. తెలంగాణలోని వెనుకబడిన తరగతుల ప్రజలు బిజెపి దొంగ నాటకాన్ని గమనించాలని కోరారు. ఈటెల రాజేందర్, ధర్మపురి అర్వింద్ తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చడానికి నోరువిప్పాలని ఎందుకు బిజెపి బిసి నేతలు నోరు మెదపడంలేదని ఆయన ప్రశ్నించారు.

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD

## భారత్ కంటే సేఫెస్ట్ కంట్రీగా పాకిస్తాన్..?

**భారతదేశం పాకిస్తాన్ :** నంబియో సేఫ్టీ ఇండెక్స్ ఆధారంగా ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన దేశంగా ఆండోరా అనే చిన్న దేశం నిలిచింది. ఈ దేశంలో ఫ్రాన్స్, స్పెయిన్ మధ్య ఉన్న పైరెన్నిస్ దీవుల్లో నెలకొని ఉంది. 2025 ఏడాదికి గానూ ఈ దేశం 84.7 స్కోరుతో టాప్ లో నిలిచింది. ఇక మిడిల్ ఈస్ట్ దేశాల్లో యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్, ఒమన్ లో అత్యల్ప క్రైమ్ రేటు ఉన్నట్లు తేలింది. ఈ దేశాల్లో సెక్యూరిటీ అధికంగా ఉన్నట్లు నివేదికలో స్పష్టం అయింది. ఈ మేరకు క్రౌడ్ సోర్స్డ్ ఆన్ లైన్ డేటాబేస్ అయిన నంబియో ద్వారా సేఫ్టీ ఇండెక్స్ బై కంట్రీ 2025 మిడ్ఇయర్త్ ఈ నివేదికను ఇచ్చింది. సేఫెస్ట్ కంట్రీస్ లిస్టులో భారత్ ను పాకిస్థాన్ దాటేసింది. క్రౌడ్ సోర్స్డ ఆన్‌లైన్ డేటాబేస్ అయిన నంబియో ద్వారా సేఫ్టీ ఇండెక్స్ బై కంట్రీ 2025 మిడ్ఇయర్త్ లిస్టులో భారత్ 66వ స్థానంలో నిలిచింది. 55.7 స్కోరు సాధించింది. యూకే 47 స్థానంలో ఉంది. ఇక అమెరికా 89 వ స్థానాన్ని కైవసం చేసుకుంది. వీటికంటే భారత్ మెరుగైన స్థానంలోనే ఉంది. కానీ భారత్ కంటే మెరుగైన స్థానాల్లో శ్రీలంక (59), పాకిస్థాన్ (65) నిలిచాయి. నంబియో ఇండెక్స్ 2025 ప్రకారం.. మొత్తం 147 దేశాల్లో భారత్ 66వ స్థానంలో నిలిచింది. ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన దేశంగా ఆండోరా అనే చిన్న దేశం నిలిచింది. ఈ దేశంలో ఫ్రాన్స్, స్పెయిన్ మధ్య ఉన్న పైరెన్నిస్ దీవుల్లో ఉంది. 2025 ఏడాదికి ఈ దేశం 84.7 స్కోరుతో టాప్ లో నిలిచింది. ఇక మిడిల్ ఈస్ట్ దేశాల్లో యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్, ఒమన్ లో అత్యల్ప క్రైమ్ రేటు ఉన్నట్లు తేలింది. ఈ దేశాల్లో సెక్యూరిటీ అధికంగా ఉన్నట్లు నివేదికలో స్పష్టం అయింది. ఈ లిస్టు ప్రకారం గీతిని 85.2 పాయింట్లను నమోదు చేసుకుంది.



## భారత్, పాక్ మధ్య యుద్ధాన్ని నేనే ఆపా : ట్రంప్

**డొనాల్డ్ ట్రంప్ :** భారత్‌పాక్ మధ్య జరిగిన ఆపరేషన్ సింధూర్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలకవ్యాఖ్యలు చేశారు. ఈ రెండు దేశాలమధ్య జరిగిన యుద్ధంలో 5 యుద్ధ ఫైటర్ జెట్లు కూలి పోయాయని చెప్పారు. అంతేకాదు ఈ యుద్ధాన్ని తానే ఆపానని, లేకపోతే అణుయుద్ధంగా మారేదేమో అని తన గొప్పలు చెప్పుకొచ్చారు. వైట్ హౌస్ కాంగ్రెస్ సభ్యులతో జరిగిన ఓ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరువురి ప్రధానులతో మాట్లాడాను: ట్రంప్ మేం భారత్‌పాక్, కాంగో రువాండా యుద్ధాలను ఆపాం.ప్రత్యేకంగా భారత్, పాక్ ల మధ్య జరిగిన దాడుల్లో ఐదువిమానాలను కూల్చివేశారు. ఇరుదేశాల మధ్య పరస్పర దాడులు జరిగాయి. అప్పుడే నేను ఇరుదేశాల ప్రధానులకు ఫోన్, చేసి వాణిజ్య కార్యకలాపాలు ఉండవని చెప్పా. ఇవి అణ్వాయుధ సామర్థ్యం గల దేశాలు. యుద్ధాన్ని ఆపకపోతే ఎక్కడఆగేదో ఎవరికీ తెలియదు. ఇరాన్ అణు సామర్థ్యాన్ని అమెరికా పూర్తిగా ధ్వంసం చేసింది. కొసావో, సెర్బియా మధ్య యుద్ధాన్ని కూడా నిలిపివేశాం. ఇంకా కొన్ని దేశాల్లో జరగలేదని ట్రంప్ చెప్పుకొచ్చారు. అంతేకాదు అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఇలా ఏదైనా చేస్తారని మీరు అనుకుంటున్నారా? ఆ దేశాల పేర్లు కూడా విన్నారో లేదో నాకుఅనుమానంౖ అని ట్రంప్ ఎద్దేవా చేశారు. ట్రంప్ వ్యాఖ్యల్ని ఖండించిన భారత్ ట్రంప్ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండిస్తోంది. ఎవరి మధ్యవర్తిత్వం లేకుండానే కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపింది. తమకు ఇతర దేశాల మధ్యవర్తితంపై ఆధారపడి పని చేయాల్సిన అవసరం లేదని, ఇందులో ట్రంప్ చెప్పుతున్న విషయాలు పూర్తిగా అవాస్తమని భారత్ పేర్కొంది. తమ దేశం ఉగ్రవాదాని కి వ్యతిరేకంగా పోరాడుతున్నదని, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని దూరం చేసుకోనంత కాలం రెండు దేశాల మధ్య ఎలాంటి ద్వైపాక్షిత ఒప్పందాలు ఉండవని భారత్ చెబుతున్నది. తమ దేశప్రజలు పాక్ ఉగ్రవాద సంస్థలకు బలైతే దాని పరిణామాలుతీవ్రంగా ఉంటాయని మరోసారి భారత్ హెచ్చరించింది. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేస్తామని, ఉగ్రవాదానికివ్యతిరేకపై పోరాడే దేశాలతో కలిసి పోరాడేందుకు తాము సిద్ధమని భారత్ చెబుతున్నది.



## టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్.

**టెస్ట్ మ్యాచ్ :** టీమిండియా - ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టుల సిరీస్ నాలుగో మ్యాచ్ నేడు ప్రారంభమైంది. ఇప్పటికే మూడు టెస్టుల అనంతరం ఇంగ్లండ్ 21 ఆధిక్యంలో ఉండగా, టీమిండియా సమకూర్చే అవకాశాన్ని సజీవంగా ఉంచుకునే నెప్పత్తితో మైదానంలోకి దిగింది. ఈ నేపథ్యంలో ఓల్డ్ ట్రాఫర్డ్ స్టేడియంలో జరుగుతున్న ఈ నాలుగో టెస్టు క్రికెట్ ప్రేమికుల దృష్టిని ఆకర్షిస్తోంది.టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు కెప్టెన్ బౌలింగ్ ఎంచుకోవడంతో భారత్ తొలుత బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. పిచ్ స్వభావం, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టాస్ గెలవడం కీలకం కాగా, టాస్ కోల్పోవడం భారత్‌కు కొంత నష్టంగా మారే అవకాశం ఉంది. అయితే భారత్ తరఫున ఈ మ్యాచ్ ద్వారా యువ పేసర్ అన్షుల్ కాంబోజ్ అంతర్జాతీయ టెస్టు అరంగేట్రం చేశాడు. హర్యానా కు చెందిన కాంబోజ్ ఇప్పటికే దేశవాళీ క్రికెట్లో తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఒక్క ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసిన ఈ యువ బౌలర్ టెస్ట్ స్థాయిలో ఎలా రాణిస్తాడన్న ఆసక్తి క్రికెట్ అభిమానుల్లో నెలకొంది. అవకాశం ఇక జట్టులో కొన్ని కీలక మార్పులు జరిగాయి. యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి గాయ సుదర్శన్‌కు అవకాశం కల్పించారు. మంచి ఫామ్‌లో ఉన్న సుదర్శన్‌కు ఇది సరికొత్త అవకాశంగా మారింది. అలాగే షార్దూల్ ఠాకూర్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు, అతడి ఆల్‌రౌండ్ ప్రతిభతో జట్టుకు మరింత బలం చేకూరనుంది. అటు, ఆతిథ్య ఇంగ్లండ్ జట్టులో ఒకే ఒక్క మార్పు జరిగింది. గాయపడ్డ ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో వెటరన్ స్పిన్నర్ లియామ్ డాసన్ ను ఎంపిక చేశారు. వెటరన్ స్పిన్నర్ భారత జట్టు : శుభ్ మాన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అన్షుల్ కాంబోజ్.ఇంగ్లండ్ జట్టు:బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), లియామ్ డాసన్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్.

## ఆగష్టు 8న టిటిడి ఆలయాల్లో సౌభాగ్యం..28న సద్గమయ కార్యక్రమం



**తిరుమల :** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని అన్ని ఆలయాల్లో ఆగస్ట్ 8వతేదీ శుక్రవారం సౌభాగ్యం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆలయా లను సందర్శించే మహిళలకు గాజులు, పూలు, పసుపు, కుంకుమ, అక్షతలు సమర్పించే ప్రత్యేక కార్యక్రమంగా దీన్ని రూపొందించారు. సనాతన ధర్మాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్ళేందుకు, విద్యార్థులకు మానవీయ విలువలు నేర్పేందుకు ఈనెల 28న సద్గమయ కార్యక్రమం ప్రారంభం కానుంది. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఏడాదిపాటు చేపట్టే పలు కార్యక్రమాలతో రూపొందించిన బ్రోచరు మంగళవారం మధ్యాహ్నం అన్నమయ్యభవనం లో ఆవిష్కరించారు. టిటిడి చైర్మన్ బిఆర్నాయుడు, టిటిడిఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు భాను ప్రకాశ రెడ్డి, సి.దివాకరరెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పనబాకలక్ష్మి, శాంతారాం, నర్సిరెడ్డి పలువురు బోర్డు సభ్యులతో కలసి ఈ కార్యక్రమం చేపట్టారు. నూతన కార్యక్రమాలు ఈ సందర్భంగా చైర్మన్ నాయుడు మాట్లాడుతూ టిటిడి . ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కార్యక్రమాలు సనాతన హిందూ ధర్మవ్యాప్తికి దోహదపడుతాయన్నారు. సనాతన ధర్మాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్ళేందుకు, ఈ బ్రోచర్ ఉపయోగపడుతుందన్నారు. ఆగస్ట్ 8న సౌభాగ్యం, అక్టోబర్ 2వతేదీ మన వారసత్వం, ఆగస్ట్ 15న సన్మార్గం, ఆగస్ట్ 31న హరికథవైభవం, అక్టోబర్ 12న అక్షరగోవిందం, డిసెంబర్ 1వతేదీ భగవద్గీతానుష్టానం, బోధన, 2026 వేసవిసెలవుల్లో 16సంవత్సరాల లోపు పిల్లలకు సంప్రదాయ భజన పై భజే శ్రీనివాసం, సంప్రదాయ భజన శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. వీటితో బాటు వన నిధి, గిరిజనార్థనం వంటి కార్యక్రమాలను రూపొందించడం చక్కగా ఉందన్నారు.

## బ్రిడ్జిని ఢీకొట్టిన డబుల్ డెక్కర్ బస్సు.. 15 మందికి గాయాలు



**యూకేలో :** యూకేలోని మాంచెస్టర్లో షాకింగ్ ఘటన జరిగింది. ఒక బ్రిడ్జి కింద నుంచి వెళ్లే క్రమంలో డబుల్ డెక్కర్ బస్సు దానిని ఢీకొట్టింది. దీంతో ఆ బస్సు పైకప్పు ఊడిపోయింది. ఎక్లేస్, సాల్ఫోర్డ్ లోని బార్టన్ లేన్ వద్ద ఉన్న బ్రిడ్జ్ వాటర్ కెనాల్ ఆక్విడక్ట్,కింద జరిగిన ఈ ఘటన వీడియో వైరల్ గా మారింది. డ్రైవర్ నిర్లక్షయమే కారణం బస్సు బ్రిడ్జికంటే అధిక ఎత్తు ఉన్నాకూడా డ్రైవర్ ఏమాత్రం ముందుజాగ్రత్తగా వ్యవహరించకుండా నిర్లక్ష్యంగా బస్సును బ్రిడ్జికింది, నుంచి తీసుకొచ్చాడు. బస్సు బ్రిడ్డికంటే ఎక్కువగా ఉండడంతో బస్సు పైకప్పు పూర్తిగా ఊడిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులోఉన్న 15మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. వీరిలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయని, ఒకరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. కొనసాగుతున్న సహాయక చర్యలు ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సేవలు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగ్రాతులను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజ్ కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. డ్రైవర్ ఎత్తు పరిమితి హెచ్చరికలు,సైన్ బోర్డులు ఉన్నా వాటిని పట్టించుకోలేదని తెలిపారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రయాణికుల గాయాలకుకారణమయ్యాడనే ఆరోపణలపై అతడిని అరెస్టు చేశారు. హెచ్చరిక బోర్డు ఎందుకంటే బస్సు డబుల్‌డెక్కర్. సాధారణంగా ఇలాంటి బస్సులుఎత్తుగానే ఉంటాయి. అయితే కొన్నిచోట్ల బ్రిడ్జి లు బస్సు ఎత్తుకంటే తక్కువ ఎత్తులో ఉంటాయి. ఇలాంటప్పుడు దీనికి సంబంధించిన హెచ్చరిక బోర్డులు, ఎత్తుపరిమితి, సైన్ బోర్డులను తప్పనిసరిగా ఉంటాయి. డ్రైవర్లు వీటిని గమనించి, తగిన జాగ్రత్తలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రయాణీకుల ప్రాణాలను కాపాడినవారుగా ఉంటారు.

## జాఫ్నా చెమ్మణి సామూహిక సమాధుల్లో చిన్నారుల అవశేషాలు

**శ్రీలంక :** శ్రీలంకలోని జాఫ్నాలో ఉన్న చెమ్మణి సామూహిక సమాధుల తవ్వకాల్లో మరో ఎనిమిది మానవ అస్థిపంజర అవశేషాలు బయటపడ్డాయి. వీటిలో ఒక చిన్నారు అస్థిపంజరం, దానితోపాటు పిల్లలు వాడే ఫీడింగ్ బాటల్ వంటి వ్యక్తిగత వస్తువులు కూడా లభ్యమయ్యాయి. దీనితో ఈ ప్రాంతంలో పాతిపెట్టబడిన వారిలో తమిళ చిన్నారులు కూడా ఉన్నారనే ఆందోళనలు మరింత పెరిగాయి. అంతర్యుద్ధంలో జరిగిన మారణహోమం 1996లో శ్రీలంక సైన్యం జాఫ్నా పెనిస్సులాను స్వాధీనం చేసుకున్న తర్వాత, వందలాదిమంది తమిళులు అపహరణకు గురయ్యారని, నిర్బంధించబడ్డారని, అలాగే చట్టవిరుద్ధంగా చంపబడ్డారని ఆరోపణలు వచ్చాయి. ఈ సామూహిక సమాధులు ఆ సైనిక చర్యల్లో చంపబడిన వారివేనని కుటుంబ సభ్యులు, మానవ హక్కుల సంఘాలు మొదటి నుంచీ వాదిస్తున్నాయి. చెమ్మణ్ణిలో ఫోరెన్సిక్ తవ్వకాల్లో మరో 15 అస్థిపంజరాలు వెలుగు ఈ మారణహోమంపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని వారు దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్నారు. చెమ్మణ్ణి సమాధులు ఆ చీకటి రోజులకు ఒక భయానక సాక్ష్యంగా నిలిచాయి. కొత్త అస్థిపంజరాలు కోర్టు ఆదేశాల మేరకు ప్రస్తుతం చెమ్మణ్ణిలో జరుగుతున్న ఫోరెన్సిక్ తవ్వకాల్లో ఈ కొత్త అస్థిపంజరాలు బయటపడ్డాయి. 45 రోజులపాటు జరిగే ఈ దశలో ఇది 17వ రోజు. బుధవారం లభించిన వాటితో కలిపి, కేవలం రెండు రోజుల్లోనే మొత్తం పదిహేను అస్థిపంజర అవశేషాలను గుర్తించారు. ఈ దశలో ఇప్పటివరకు మొత్తం 65 మానవ అవశేషాలను పూర్తిగా వెలికితీయగా, మొత్తం గుర్తించిన మృతదేహాల సంఖ్య 80కి చేరింది. శ్రీలంకలో జాతుల మధ్య సాగుతున్న ఉద్రిక్తతలు దశాబ్దాల పోరాటం శ్రీలంకలో తమిళులకు, స్థానికుల మధ్య గత కొన్ని దశాబ్దాలుగా పోరాటం జరుగుతున్నది. తమిళులు తమకు రాజ్యాధికారాలతో పాటు ఆదేశ పౌరులుగానే చూడాలనే డిమాండ్ పెరగడంతో ఆరంభమైన ఘర్షణలు అనేకులు తమ ప్రాణాలనే కోల్పోయారు. జాతులమధ్య విభేదాలతో నిత్యం ఇక్కడ గొడవలు జరుగుతూనే ఉన్నాయి. పిల్లలు వాడే పాలు తాగే బాటిల్, కొన్ని గుడ్డముక్కలు ఉండడం వల్ల ఇక్కడ పాతిపెట్టబడిన వారిలో చిన్నపిల్లలు కూడా ఉన్నారని తెలుస్తోంది. అంతర్జాతీయ దర్యాప్తు డిమాండ్లు ఈ దర్యాప్తును ఇప్పటివరకు జాఫ్నాలోని శ్రీలంక పోలీసులు పర్యవేక్షించారు. అయితే, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ (సిఐడి) అధికారులు కూడా రంగంలోకి దిగారు. సీఐడీ దర్యాప్తు చేపట్టడంపై తవ్వకాలు జరుగుతున్న ప్రాంతంలో కొన్ని వివాదాలు తలెత్తాయని తెలుస్తోంది.



జాఫ్నా చెమ్మణి సామూహిక సమాధుల్లో చిన్నారుల అవశేషాలు

## సామాన్యుడిగా ట్రామ్‌లో ప్రయాణించిన దుబాయ్ పాలకుడు



**దుబాయ్ పాలకుడు :** సాధారణంగా దేశాధినేతలు గట్టి భద్రత చర్యల మధ్యే ప్రజల్లో కనిపిస్తారు. వారెక్కడికైనా వెళ్తే ముందుగానే ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు జరుగుతుంటాయి. కానీ దుబాయ్ పాలకుడు షేక్ మొహమ్మద్ బిన్ రాషిద్ అల్ మక్తూమ్ ఈ సాంప్రదాయానికి భిన్నంగా వ్యవహరించారు. ఇటీవల ఆయన దుబాయ్‌లోని ఓ పబ్లిక్ ట్రామ్‌లో సాధారణ ప్రయాణికుల మధ్య ప్రయాణించడంతో అందరికీ ఆశ్చర్యం కలిగింది. ఈ ప్రయాణాన్ని కొందరు స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది వేగంగా వైరల్ అయింది. ట్రామ్‌లో ఆయన్ను చూసిన ప్రజలు క్షణాల్లో గుర్తించి ఆశ్చర్యపోయారు. అతని సాదాసీదా ప్రవర్తనకు పలువురు కొనియాడుతూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ ఘటన దుబాయ్ పాలకుడు ప్రజలతో ఎంత దగ్గరగా ఉండాలనే దృక్పథాన్ని తెలియజేస్తోంది. వీఐపీ బేహేవియర్‌కు భిన్నంగా ప్రజల మధ్య కలిసిమెలిసి ఉండే ఆయన శైలికి ఇది మరో ఉదాహరణగా నిలిచింది. పాలకుడి సింప్లిసిటీ దుబాయ్ పాలకుడు షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తమ్ తాజాగా పబ్లిక్ ట్రామ్‌లో ప్రయాణించారు. ట్రామ్ స్టేషన్ సందర్శనకు వచ్చిన ఆయన.. అధికారులతో మాట్లాడారు. అనంతరం రద్దీగా ఉన్న ట్రామ్‌లో సామాన్యుడిగా ప్రయాణించారు. అందులో ఉన్న ప్రయాణికులు పాలకుడిని చూసి ఒక్కసారిగా ఆశ్చర్యానికి గుంయ్యారు. షేక్ మొహమ్మద్ ట్రామ్‌లో ఓ పక్కన కూర్చొని ఉన్న దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇది చూసిన నెటిజన్లు దుబాయ్ పాలకుడి సింప్లిసిటీని మెచ్చుకుంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా, దుబాయ్ పాలకుడు షేక్ మొహమ్మద్ బిన్ ఇలా ఎలాంటి హడావుడి లేకుండా సామాన్యులతో కలిసి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లో ప్రయాణించడం ఇదేమీ మొదటి సారి కాదు. 2023లో ఓసారి దుబాయ్ మెట్రోలో ప్రయాణించి స్థానికులను ఆశ్చర్యానికి గురి చేశారు.

## పాకిస్తాన్ పై భారత్ అనూహ్య నిర్ణయం

**జూలై 23 :** ఎంతో ప్రశాంతంగా ఉన్న భారతదేశం పహల్గామ్ ఉగ్రదాడితో మొత్తం ప్రపంచమే ఉలిక్కిపడేలా చేసింది. హానీమూన్ జంటలు, కుటుంబ సభ్యులు ఉల్లాసంగా పహల్గామ్లో విహరిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఉగ్రవాదులు వీరిపై కాల్పులను జరిపారు. హిందువులు, మగవారిని టార్గెట్ చేసిన కాల్పుల్లో 26మంది మగవారిని హతమార్చింది. దీంతో ఈ కుటుంబాలకు పెద్దదిక్కు లేకుండా చేసిన ఉగ్రవాదులపై భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో యుద్ధానికి దిగింది. ఈ దిగ్భ్రాంతికర ఘటనను కేంద్ర ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. పాక్ విమానాలకు భారత గగనతలంపై నిషేధం ఆగస్టు 23 వరకు పొడిగింపు పాకిస్థాన్పై కఠిన ఆంక్షలను విధించింది. విమానాల రాకపోకలను నిషేధాలను పొడిగించిన భారత్ అప్పట్లోనే భారత గగనతలంలోకి పాకిస్తాన్



విమానల రాకను నిషేధించింది కేంద్ర ప్రభుత్వం. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఈ నిషేధాన్ని పొడిగించింది. భారత గగనతలంలోకి పాకిస్తాన్ విమానాల రాకపోకలపై విధించిన నిషేధాన్ని ఆగస్టు 23వరకు పొడిగించింది. ఈ విషయాన్ని పౌర విమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మోహోల్ వెల్లడించారు. ఈ మేరకు తన అధికార ఎక్స్ అకౌంట్లో ఈ సమాచారాన్ని పోస్ట్ చేశారు. నోటీసు టు ఎయిర్మెన్ను అధికారికంగా 2025 ఆగస్టు 23వరకు పొడిగించినట్లు తెలిపారు. ఉగ్రదాడి అనంతరం భారత్‌పాక్ మధ్య ఉద్రిక్తతలు మూడుమెట్లు పెరిగిన పరిస్థితి పహల్గామ్ ఉగ్రవాద దాడి తరువాత మే నెలలో భారత్‌పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. భద్రతపరమైన కారణాలతో ఆంక్షలు భద్రతపరమైన కారణాల దృష్ట్యా ఈ నిషేధాన్ని పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. దీనివల్ల పాకిస్తాన్ విమానయాన సంస్థలు భారత్ మీదుగా రాకపోకలు సాగించట్లేదు. ఫలితంగా వాటి ప్రయాణ సమయం దాదాపు 1015శాతం వరకు పెరుగుతోంది. సింధూనదీ జలాలను కూడా భారత్ నిలిపివేసింది. దీంతో పాకిస్థాన్ రైతులకు నీరులేక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం రెండు దేశాలమధ్య తీవ్ర ఉద్రిక్తత వాతావరణం కొనసాగుతున్నది.

## పాస్‌పోర్టుల జాబితాలో మెరుగుపడిన భారత్ ర్యాంక్

**ప్రపంచంలో :** ని శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబి తాలో భారత్ స్థానంలో గతేడాదితో పోలిస్తే కొంత మెరుగుదల కనిపించింది. హెన్లీ పాస్ పోర్ట్ ఇండెక్స్ 2025 తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, గత ఏడాది 80వ స్థానంలో ఉం డగా.. ఈసారి మూడు స్థానాలు మెరుగుపడి 77వ స్థానానికి చేరింది. అయితే, వీసా రహితం గా ప్రయాణించగల దేశాల సంఖ్య మాత్రం 62 నుంచి 59కి తగ్గింది. మలేసియా, ఇండో నేసియా, మాల్దీవులు, థాయ్‌లాండ్ వంటి దేశాలు వీసా లేకుండా ప్రవేశాన్ని అనుమతిస్తుం డగా, శ్రీలంక, మకావు, మయన్మార్ వంటి కొన్ని దేశాలు భారతీయులకు వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. ఈ జాబితా దేశ పౌరులు ఎన్ని దేశాలకు వీసా లేకుండా వీసాఆన్అరైవల్ ద్వారా ప్రయాణించగలరో ఆధారంగా తయారు చేయబడుతుంది. సింగపూర్ అగ్ర స్థానం హెన్లీ సూచిక ప్రకారం, ఈ సంవత్సరం ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ వంటి దేశాలు 1వ స్థానాన్ని భాగ స్వామ్యం చేసుకున్నాయి. ఈ దేశాల పౌరులు 194 దేశాలకు వీసా అవసరం లేకుండా ప్రయా ణించ గలుగుతున్నారు. వీసా రహితంగా ట్రావెల్ చేయగలిగిన గమ్యస్థానాల ఆధారంగా హెన్లీ పాస్ పోర్ట్ ఇండెక్స్ 2025 ఈ ర్యాంకింగ్స్‌ను ఇచ్చింది. మొత్తం 199 దేశాల్లో అత్యంత శక్తి మంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో సింగపూర్ పాస్‌పోర్టు అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, నిలిచిన విషయం తెలి సిందే. అయితే, ఈ సారి సింగపూర్ మా త్రమే టాప్ ర్యాంక్ సాధించింది. ఇక ఈ జాబి తాలో జపాన్, దక్షిణ కొరియా దేశాలు రెండో స్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్‌పోర్టులతో 190 దేశాలను చుట్టిరావొచ్చు. డెన్మార్క్, ఫిన్లాం డ్, ఫ్రాన్స్, జర్మనీ, ఐర్లాండ్, ఇటలీ, స్పెయి న్‌లు మూడో స్థానంలో ఉన్నాయి. ఈ దేశాల పాస్ పోర్టులతో 189 దేశాల్లో వీసా లేకుండానే ప్రయాణాలు సాగించొచ్చు. నార్వే, పోర్చుగల్, స్వీడన్ సంయుక్తంగా 4వ స్థానంలో నిలిచాయి. న్యూజిలాండ్, గ్రీస్, స్విట్జర్లాండ్ 5వ స్థానంలో ఉన్నాయి.ఈ జాబితాలో అఫ్గానిస్థాన్ చిట్ట చివరి స్థానంలో నిలిచింది. ఆదేశ పాస్‌పోర్టుతో కేవలం 25 దేశాలకు మాత్రమే వీసా ఫ్రీ ఎంట్రీ ఉంటుంది. భారతీయ పాస్‌పోర్ట్ రకాలు భారతదేశంలో, ప్రధానంగా నాలుగు రకాల పాస్‌పోర్ట్‌లు ఉన్నాయి: సాధారణ (నీలం), అధికారిక (తెలుపు), దౌత్య (మెరూన్) మరియు అత్యవసర సర్టిఫికేట్ (నారింజ). ప్రతి రకం వేరే ప్రయోజనాన్ని అందిస్తుంది మరియు వ్యక్తి యొక్క స్థితి మరియు వారి ప్రయాణ స్వభావం ఆధారంగా జారీ చేయబడుతుంది.

## తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు.. హెచ్చరించిన అధికారులు



**బంగాళాఖాతం లో :** ఏర్పడిన ఉపరితల ద్రోణి త్వరలోనే అ ల్పపీడనంగా మారే అవ కాశం ఉందని వాతావరణకేంద్రం ప్రకటించింది. ఈపరిణా మం కారణంగా తెలంగాణ రాష్ట్రం లోని పలు జి ల్లాల్లో మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవ కాశముందని అధి.కారులు హెచ్చరిం చారు. బుధవారం నుంచి ములుగు, జయశంకర్ భూపాల పల్లి, భద్రాద్రి కొత్తగూడెం, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అక్కడక్క డుగా అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ ఆ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ పలు సూచ నలు చేసింది. కొన్ని ప్రాంతాల్లో తేమ పెరిగే కారణంగా ఉరుములు, మెరుపులు సంభవించే అవ కాశం ఉందని తెలిపారు.

## జపాన్‌తో భారీ వాణిజ్య ఒప్పందం జరిగినట్లు ప్రకటించిన ట్రంప్

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా జపాన్‌తో జరిగిన భారీ వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు.



ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య వ్యాపార సంబంధాలను మరింత బలపరచనున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రకటనపై జపాన్ ప్రధానమంత్రి షిగేరు ఇసిబా స్పందిస్తూ, ఈ ఒప్పందాన్ని హర్షాతిరేకాలతో స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇసిబా మాటల్లో, ఈ ఒప్పందం ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త దిశనిస్తుంది. వాణిజ్య, పెట్టుబడుల పరంగా ఇది రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు లాభదాయకంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం వివిధ రంగాల్లో టారిఫ్‌లు తగ్గింపు, సాంకేతిక పరిజ్ఞానం మార్పిడి, వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి వంటి అంశాలు ఉండే అవకాశం ఉంది. అతిపెద్ద డీల్ ఇదే ఫిలిప్పీన్స్‌తో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని కూడా ట్రంప్ ప్రకటించారు. జపాన్ టారిఫ్ రేట్‌ను 15 శాతానికే ఫిక్స్ చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న దేశాల్లో ఈ రేట్ అత్యంత కనిష్టమైంది. జపాన్ వాహనాలపై విధిస్తున్న రేట్‌ను 25 శాతానికి పెంచాలనుకున్నారు, కానీ దాన్ని 15 శాతానికే కుదించినట్లు జపాన్ ప్రధాని ఇషిబా తెలిపారు. జపనీస్ వైపు పన్ను శాతం తగ్గినట్లు ఎటువంటి ప్రకటన జరగలేదు. బలమైన రీతిలో లాబీయింగ్ చేయడం వల్లే అమెరికా తమపై పన్నులను భారీగా వసూల్ చేయడం లేదని జపాన్ ప్రధాని వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్‌హౌజ్‌లో ట్రంప్‌తో జరిగిన సమావేశంలో టారిఫ్‌ల కన్నా ఇన్వెస్ట్‌మెంట్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పినట్లు తెలిపారు. ఆగస్టు ఒకటో తేదీ వరకు డీల్ కుదుర్చుకోకుంటే, వాణిజ్య పన్నులను పెంచనున్నట్లు ట్రంప్ హెచ్చరిక ఇచ్చిన నేపథ్యంలో కొన్ని దేశాలు ఆ ఒప్పందానికి రెడీ అయ్యాయి. డీల్‌కు చెందిన వివరాలను శ్వేతసౌధం ఇంకా రిలీజ్ చేయలేదు.చరిత్రలో అతిపెద్ద వాణిజ్యం ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ ప్రకటించారు. జపాన్‌తో జరిగిన అతిపెద్ద డీల్ ఇదే అని ఆయన వెల్లడించారు. ట్రుత్ సోషల్‌లో ఆయన దీనికి సంబంధించిన ఓ వీడియోను పోస్టు చేశారు. అమెరికాలో సుమారు 550 బిలియన్ల డాలర్లు ఇన్వెస్ట్ చేయడానికి జపాన్ సిద్ధంగా ఉంది. అలాగే 15 శాతం దిగుమతి సుంకాన్ని కూడా చెల్లించేందుకు జపాన్ అంగీకరించింది. పెరిగిన నిస్సాన్ షేర్లు ఫిలిప్పీన్స్ ఉత్పత్తులపై 19 శాతం పన్ను విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. ఆ దేశ అధ్యక్షుడితో జరిగిన భేటీ తర్వాత ఆయన ఈ ప్రకటన చేశారు. కొత్త టారిఫ్ విధానంపై ట్రంప్ తన సోషల్ మీడియాలో ప్రకటించారు. అయితే అమెరికా వస్తువులపై విధించే సుంకాన్ని తగ్గించనున్నట్లు ఫిలిప్పీన్స్ తెలిపింది. ఇండోనేషియాకు చెందిన వస్తువులపై కూడా 19 శాతం పన్ను విధించనున్నట్లు ట్రంప్ తెలిపారు. ట్రంప్ ప్రకటనతో.. జపాన్‌లోని కార్ల కంపెనీల షేర్లు పెరిగిపోయాయి. జపాన్ కార్లపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 15 శాతానికి తగ్గించారు. దీంతో నిస్సాన్ షేర్లు పెరిగిపోయాయి. 8.5 శాతం షేర్లు పెరిగాయి. హోండా షేర్లు 11 శాతం, టొయోటా షేర్లు 14 శాతం వృద్ధి చూపించాయి. కొత్త అగ్రిమెంట్ ప్రకారం అమెరికా వాహనాలకు జపాన్‌లో ఎంట్రీ లభించనున్నది.

# హరిహర వీరమల్లు పార్ట్ 2 పై పవన్ స్పందన

**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి తన సినిమా ప్రాజెక్ట్‌పై స్పందించారు.** మంగళగిరిలో విలేకరులతో మాట్లాడుతూ హరి హర వీరమల్లు పార్ట్ – 2 గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. హరి హర వీరమల్లు పార్ట్ 1 – స్వోర్డ్ vs స్పిరిట్ ఈ నెల 24న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా పవన్ మీడియాతో ముఖాముఖి మాట్లాడారు. అభిమానుల్లో అంచనాలు పెరిగిన నేపథ్యంలో పవన్ మాట్లాడిన విషయాలు హైలైట్‌గా మారాయి. రెండవ భాగాన్ని తాను పూర్తిగా మనసుతో చేయాలనుకుంటున్నానని పవన్ చెప్పారు. అయితే ఆ మూవీ చేయాలంటే తగిన బడ్జెట్, సరైన సమయం అవసరం అని వివరించారు. ఈ రెండూ ఉంటేనే పార్ట్ 2 చేద్దాం అనుకుంటున్నాను. దేవుడి దయ ఉండాలి” అని ఇప్పటికే కొంత షూటింగ్ పూర్తయింది హరి హర వీరమల్లు పార్ట్ 2లో షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైందని పవన్ చెప్పుకొచ్చారు. దాదాపు 20–30 శాతం వరకూ చిత్రీకరణ పూర్తయిందని వెల్లడించారు. ఇది అభిమానులకు ఊరట కలిగించే అంశంగా మారింది. సినిమా కథ విషయానికొస్తే, కోహినూర్ వజ్రాన్ని బలవంతంగా తీసుకెళ్లిన చరిత్ర నేపథ్యంగా ఈ కథ ఉందని పవన్ వివరించారు. ఇది ఒక ఊహా కథే. కానీ ప్రజల్లో దేశభక్తిని నింపేలా రూపొందించాం” అని ఆయన వివరించారు. సర్వాయి పాపన్నతో సంబంధం లేదు ఈ చిత్రం సర్వాయి పాపన్న జీవితకథ ఆధారంగా నిర్మించలేదని పవన్ స్పష్టం చేశారు. చాలా మంది ఫిక్షనల్ కథను పాపన్నతో కలిపి చూస్తున్నారని, కానీ ఈ సినిమా పూర్తిగా వేరే అని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ సినిమాలపై స్పష్టత ఇవ్వడం అభిమానులకు సంతోషం కలిగిస్తోంది. పార్ట్ 1 విడుదల తర్వాత పార్ట్ 2 గురించి మరిన్ని అప్‌డేట్స్ రావొచ్చని ఆశిస్తున్నారు.



# వీరమల్లు సినిమా హిట్ అవ్వాలని జనసైనికుల పూజలు

**టాలీవుడ్ సినిమా :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా జూలై 24న విడుదల కానున్న సందర్భంగా, విశాఖలో జనసైనికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంపత్ వినాయకునికి పూజలు చేసి, 108 కొబ్బరికాయలు కొట్టి, సినిమా హిట్ కావాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ చరిత్ర ఆధారంగా చేసిన సినిమా రాబోతుండటంతో ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నామని అభిమానులు పేర్కొన్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కావడం గర్వకారణమని వారు అంటున్నారు. చరిత్రను తెలిపే విజువల్ గ్రాండియర్ హరిహర వీరమల్లు చిత్రం 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో రూపొందిన పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ. పవన్ కళ్యాణ్ చారిత్రక యోధుడి పాత్రలో కనిపించనున్న ఈ సినిమాను క్రిష్, జ్యోతికృష్ణలు సంయుక్తంగా దర్శకత్వం వహించారు. మెగా సూర్య ప్రొడక్షన్స్‌పై ఏ.ఎం. రత్నం సమర్పణలో ఏ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేయగా, సినిమా రన్ టైమ్ 2 గంటల 42 నిమిషాలుగా ప్రకటించారు. విజువల్ గ్రాండియర్, చక్కటి కథనం, కుటుంబ సమేతంగా చూడదగ్గ క్లీన్ కంటెంట్‌తో సినిమా రూపొందిందని యూనిట్ చెబుతోంది. బుకింగ్ హవా – ప్రీమియర్ షోలు హౌస్‌ఫుల్ ఈ సినిమాకు సంబంధించి టికెట్ బుకింగ్స్ ఇప్పటికే ప్రారంభమయ్యాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా బుకింగ్స్ లైవ్ కాగా, చాలా ప్రాంతాల్లో మారాయి. జూలై 23 రాత్రి 9 గంటలకు ప్రీమియర్ షోలు ప్రారంభం కానుండగా, టికెట్లకు భారీ డిమాండ్ నెలకొంది. ప్రభుత్వం టికెట్ ధర పెంపుకు ప్రత్యేక అనుమతి ఇవ్వడంతో, పవన్ అభిమానుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. రెండు సంవత్సరాల విరామం తర్వాత పవన్ కళ్యాణ్ పాన్ ఇండియా స్థాయిలో తెరపైకి వస్తున్న ఈ చిత్రంపై టాలీవుడ్ మొత్తం దృష్టి నిలిపింది.




# పాకిస్తాన్‌లో ప్రేమజంటను కాల్చిచంపిన గుంపు



**పాకిస్తాన్ :** ఇటీవల కాలంలో పరువుహత్యల సంఖ్య పెరిగిపోతున్నాయి. కడప జిల్లాలోని గండికోటలో తమకు నచ్చని అబ్బాయిని ప్రేమించిందని యువత సొంత అన్నయ్యలు హతమార్చారు. ఈ ఉదంతాన్ని పరువుహత్యగా పోలీసులు తేల్చారు. ఇలాంటి ఘనటే ఒకటి పాకిస్థాన్లో కూడా జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. బానో, ఇహ్సనుల్లా జంటను కొంతమంది గ్రైపుగా జీపుల్లో తీసుకువచ్చి మరీ గన్స్ తో కాల్చి చంపేశారు. నిర్జన ఎడారి ప్రదేశంలో జరిగిన ఈ హత్యకు సంబంధించిన వీడిని సోషల్మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పాకిస్తాన్‌లో జరిగిన పరువు హత్య అని తెలుస్తోంది. జూన్లో ఈ హత్య జరిగిందని అక్కడివవారు చెబుతున్నారు. పరువు హత్యల పైన పాకిస్తాన్‌కి కలకలం – ప్రేమించారనే నేరానికి బానో, ఇహ్సనుల్లా దారుణ హత్య ఈ ఘటన తర్వాత దారుణానికి ఒడిగట్టిన 13 మందిని బలూచ్ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. వీరిలో అక్కడ ఒక గిరిజన తెగకు చెందిన అధిపతి సర్దార్ షెర్బాజ్ సతర్జాయ్ కూడా ఒకరు. పాక్లో ఆందోళన కలిగిస్తోన్న పరువుహత్యలు బానోబాబీ ఆమె ప్రియుడు ఇహ్సనుల్లాల హత్య పరువు హత్య అని చెబుతున్నారు. పాష్టో గిరిజన వంశానికి చెందిన బానో జిర్గా వర్గానికి చెందిన ఇహ్స నుల్లాలు ప్రేమించుకున్నారు. ఇది ఆమె అన్నతోపాటు ఎవరికీ నచ్చలేదు. అందుకే వారు సతక్జాయ్ ఆమోదంతో ప్రేమికులను ఇద్దరినీ ఒకే సారి చంపేశారు. చనిపోయినప్పుడు బబానూ చేతిలో ఖురాన్ పట్టుకుని ఉంది, మీరు నన్ను కాల్చడం తప్ప ఏమీ చేయలేరని.. నాతో ఏడడుగులు నడవండి.. ఆ తర్వాత మీరు నన్ను కాల్చి చంపొచ్చని బానూ చివరి మాటలు మాట్లాడినట్లు వీడియోలో స్పష్టంగా తెలుస్తోంది. బానో హత్యపై పాక్‌లో అలజడి బానో హత్య తర్వాత దీనికి సంబంధించిన వీడియో పాకిస్తాన్‌లో వైరల్ అయింది. దీంతో అక్కడంతా ఆగ్రహావేశాలు చెలరేగాయి. దీంతో అక్కడంతా ఆగ్రహావేశాలు చెలరేగాయి. దీంతో బలూచ్ పోలీసులు వెంటనే గిరిజన నాయకుడు సతక్జామ్తో సహా 13మందిని అరెస్ట్ చేశారు. ఉగ్రవాదం, కరువు, సంప్రదాయ ముసుగులో అమానవీయతలు పాకిస్థాన్లో ఉగ్రవాదం వేళ్లూనికుని పోయింది. అనేక ఉగ్రవాద సంస్థలకు పాక్ ప్రభుత్వం మద్దతునిస్తున్నది. ఈ ఉగ్రవాద సంస్థలే దేశ ఆర్థికవనరులకు తీవ్రవిఘాతం కలిగిస్తున్నాయి. ప్రపంచదేశాల సాయం అందకుండా చేస్తున్నాయి. తద్వారా పాకిస్థాన్లో ఒకవైపు కరవు, అధిక ధరలతో సామాన్య ప్రజల జీవనవిధానం దయనీయంగా ఉంది. వీటికితోడు ఇలాంటి పరువుహత్యల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. పాక్ మానవ హక్కుల కమిషన్ 2024లో అక్కడ 405 పరువు హత్యలు జరిగాయని చెబుతోంది. ఇందులో ఎక్కువగా మహిళలు 335 మంది ఉండగా.. 119 మంది పురుషులు ఉన్నారు. ఈ పరువు హత్యలు ఎక్కువగా బెలూచిస్తాన్, పంజాబ్లోలో జరుగుతున్నాయి. బంధువులే వీటిని ఎక్కువగా చేస్తున్నారని అంటున్నారు.

# ఈ పండ్లను తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి..



**ఇటీవల కాలంలో :** ప్రజలలో కిడ్నీ సంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయి. యువత నుండి వృద్ధుల వరకు ఈ సమస్యలు ఎదురవుతున్నాయి. ఆరోగ్య శైలిలో మార్పులు, అపరిపక్వ ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో నిర్లక్ష్యం వంటి అనేక అంశాలు దీనికి కారణమవుతున్నా యి. అయితే కిడ్నీ సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు చికిత్స తీసుకోవడం తోపాటు ఆహారం విషయంలోనూ మార్పులు చేసు కోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తినడం వల్ల కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ ల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోయి కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. కొన్ని రకాల పం డ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే పరిస్థితి మెరుగు పడుతుంది. అలాగే కిడ్నీలు చెడిపోకుండా చూసుకోవచ్చు. కిడ్నీలు ఆరోగ్యం గా ఉండాలంటే కొన్ని రకాల పండ్లను రోజూతినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అన్ని రకాల బెర్రీలు.. బెర్రీ పండ్ల జాతికి చెందిన రాస్ప్ బెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, క్రాన్ బెర్రీలను తరచూ తింటుంటే కిడ్నీలు ఆరో గ్యంగా ఉంటాయి. ఈ పండ్లలో పొటాషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిల్లో ఉండే ఆంథోసయనిన్స్, ఎల్లాజిక్ యాసిడ్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కిడ్నీల వాపులను తగ్గిస్తాయి. కణాలు డ్యామేజ్ అవకుండా ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. క్రాన్ బెర్రీలను తినడం వల్ల మూత్రాశయ ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. కిడ్నీలపై పడే భారం కూడా తగ్గుతుంది. అ యితే ఈ పండ్లను నేరుగానే తినాలి. డ్రై ఫ్రూట్స్ రూపంలో, ఫ్రిజ్‌లో నిల్వ చేసినవి తిన కూడదు.

# మంగళగిరిపై ఐటి కంపెనీల ఆసక్తి !


**మంగళగిరి :** ఐటి, ఇతర కంపెనీలు మంగళగిరికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, భవిష్యత్లో 50వేల మంది పనిచేసేందుకు అవకాశం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై ఉండవల్లి నివాసంలో అధికారులతో మంత్రి సమీక్షించారు. వివిధ పనుల పురోగతిని అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరికి ఐటీ, నాన్ ఐటీ కంపెనీలు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, ఇందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టిసారించాలన్నారు. మంగళగిరిలో వివిధ ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్నవారికి రెండో విడతలో 2వేల ఇళ్ల పట్టాల పంపిణీకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మిగిలిన ఇళ్ల పట్టాల విషయంలోనూ పనులను వేగవంతం చేయాలని సూచించారు.



నియోజకవర్గ వ్యాప్తంగా 10వేల టిడ్కో ఇళ్ల నిర్మాణం! ప్రజలు నివసించేందుకు అనుకూలంగా వివిధ ప్రాంతాల్లో నియోజకవర్గవ్యాప్తంగా 10వేల టిడ్కో ఇళ్లను నిర్మించాల్సిన అవసరం ఉంది. ఇందుకు అవసరమైన స్థల సేకరణపై అధికారులు దృష్టి సారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో అందుబాటులో ఉన్న భూముల వివరాలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. తాడేపల్లి రిటైనింగ్ వాల్, మంగళగిరి లక్ష్మి నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, మోడ్రన్ లైబ్రరీ, పార్కు, స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులపైనా మంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి 8, జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

# పాపం హనీ ట్రాప్‌లో చిక్కుకున్న మంత్రి ఎక్కడంటే?

## లీక్ అయిన హనీ ట్రాప్ వీడియోలు : మహారాష్ట్రలో కలకలం




మహారాష్ట్ర రాజకీయాలను ప్రస్తుతం ఒక హనీ ట్రాప్ కేసు కుదిపేస్తోంది. ఈ కేసులో 72 మందికి పైగా సీనియర్ అధికారులు, మాజీ మంత్రులు చిక్కుకున్నట్లుగా సంచలనాత్మక ఆరోపణలు వెలువడ్డాయి. దీనికి సంబంధించి ఒక మంత్రి నాసిక్‌లోని ఒక లగ్జరీ హోటల్‌లో మహిళతో గడిపిన వీడియోలు లీక్ కావడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. ఈ పరిణామం మహారాష్ట్రలోని రాజకీయ వర్గాల్లో, ప్రభుత్వ అధికారుల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది. నాసిక్, ముంబై, పూణే, థానే వంటి ప్రధాన నగరాల్లోని లగ్జరీ హోటల్ గదులలో రహస్యంగా కెమెరాలను ఏర్పాటు చేసి, ఒక మహిళ అధికారులను, రాజకీయ నాయకులను బ్లాక్‌మెయిల్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ హనీ ట్రాప్ వెనుక నాసిక్‌కు చెందిన ఒక ప్రముఖ రాజకీయ పార్టీకి చెందిన మాజీ అధికారి ఉన్నాడని మీడియా వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై విపక్షాలు అధికార పక్షాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నాయి. లీక్ అయిన వీడియోలు, ఆరోపణలు మరియు విచారణలో జాప్యం మహారాష్ట్రలో చోటు చేసుకున్న ఈ హనీ ట్రాప్ ఘటన, రాజకీయ వర్గాల్లో, ఉన్నతాధికారుల మధ్య భయాందోళనలను కలిగించింది. ఈ వ్యవహారంపై ఒక రాజకీయ నాయకుడు బహిరంగంగా స్పందిస్తూ, 72 మంది సీనియర్ అధికారులు, మాజీ మంత్రులు ఈ హనీ ట్రాప్‌లో చిక్కుకున్నారని ఆరోపించడం ఈ కేసు తీవ్రతను మరింత పెంచింది. నాసిక్‌లోని ఒక లగ్జరీ హోటల్‌లో రహస్యంగా చిత్రీకరించిన వీడియో లీక్ కావడంతో, ఈ విషయంపై ప్రజల్లో, ప్రతిపక్ష పార్టీలలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ లీక్ అయిన వీడియోలో ఒక మంత్రి ఒక మహిళతో ఏకాంతంగా గడిపినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ వీడియో బయటకు వచ్చిన తర్వాత, మహారాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. నాకా పోలీస్ స్టేషన్‌లో ఒక మహిళ చేసిన ఫిర్యాదు ఆధారంగా, ఈ హనీ ట్రాప్ ఆరోపణలు నిజమేనని ప్రాథమికంగా తేలిందని సమాచారం. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. అయితే, ఇంత పెద్ద కుంభకోణం బయటపడిన తర్వాత కూడా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దీనిపై ఎటువంటి స్పందన వ్యక్తం చేయకపోవడం, స్టేట్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ విచారణ చేపట్టకపోవడంపై పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

# చైనీయులకు వీసాల పునరుద్ధరణ

## చైనాపై భారత్ సంచలన నిర్ణయం తీసుకుంది.

చైనా పర్యటకులు, వ్యాపారవేత్తలు, ఇతర సందర్శకులకు వీసాలను, మంజూరు చేయాలని నిర్ణయించింది. కొత్త వీసాల జారీ ప్రక్రియను గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఐదు సంవత్సరాల అనంతరం పునరుద్ధరణ చైనా సందర్శకులు, పర్యాటకులకు వీసాలను పునరుద్ధరించడం అయిదు సంవత్సరాల తరువాత ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2020లో వీటిని నిలిపివేసిన ప్రభుత్వం లడక్ తూర్పు ప్రాంతం, సమీపంలో వాస్తవాధీన రేఖ వద్ద గల గాల్వన్ వ్యాలీ లో 2020 జూన్ 15, 16వ తేదీల్లో భారత్‌చైనా సైనికుల మధ్యఘర్షణ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. 20 మంది భారత జవాన్ల వీరమరణం ఈ ఘటనలో 20 మంచి భారత జవాన్లు వీరమరణం పొందారు. ఆ ఘర్షణల్లోనే తెలంగాణకు చెందిన కల్నల్ బీకుమల్ల సంతోష్బాబు అమరుడయ్యారు. ఈ ఉదంతం అనంతరం అప్పట్లో భారత ప్రభుత్వం వీసాలను నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణలు జరిగినప్పటి నుంచి వాస్తవాధీన రేఖ వద్ద యుద్ధ వాతావరణంకొనసాగుతూనే వచ్చింది. శాంతిమార్గం వైపు అడుగులు రెండు దేశాల మధ్య కొనసాగుతోన్న విభేదాలను రూపుమాపేలా, శాంతియుత వాతావరణం నెల కొల్పేలాముందడుగు వేశారు. మూడుదశల్లో బలగాలను వెనక్కి పిలిపిం చుకోవడానికి రెండుదేశాల సైన్యాధికారుల మధ్య అంగీకారం కుదిరింది. ఈ క్రమంలో విదేశాంగ శాఖమంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ ఇటీవలే చైనాలో అడుగుపెట్టారు. బీజింగ్ లో అదేశాధ్యక్షుడు జిన్పింగ్తో సమావేశం అయ్యారు. 2024 అక్టోబరులో రష్యాలోని కజాన్లో జరిగిన మోదిజిన్ పింగ్ శిఖరాగ్ర సమావేశం వంటి దౌత్యప్రయత్నాలు జరిగాయి. అవన్నీ కూడా సత్ఫలితాలను ఇచ్చాయి. భిన్నాభిప్రాయాలు వాస్తవాధీన రేఖ వవెంబడి దళాల ఉపసంహరణ, 2020కి ముందున్న గస్తీ ఏర్పాట్లను పునరుద్ధరించడం వంటి అంశాలపై ఇరుదేశాలు అంగీకారానికి వచ్చాయి. ఈ పరిణామంపై సోష ల్మీడియాలో నెటిజన్లు భిన్నాభిప్రా యాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఈ పరిణామాలపై హర్షం వ్యక్తం చేస్తుండగా మరికొందరు చైనాను నమ్మవద్దని అంటున్నారు. చైనా గవర్నమెంట్ మాత్రం నమ్మకూడదని చెబుతున్నారు.



# ఫిట్‌గా ఉండాలంటే శారీరక శ్రమ అవసరమన్న ధోనీ

**టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ** మరోసారి తన నిశితమైన ఆలోచనలతో అభిమానులను ఆకట్టుకున్నాడు. రాంచీలో జరిగిన ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో పాల్గొన్న ధోనీ, భారతీయుల ఫిట్‌నెస్ పై తన అభిప్రాయాలను వెల్లడించాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటికీ ధోనీ తన ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. శారీరక శ్రమను ప్రోత్సహించాలి మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక శ్రమ ఎంతో అవసరం,” అని ధోనీ అన్నారు. రోజువారీ జీవితంలో శ్రమించే అవకాశం తగ్గిపోతుండడంతో, ప్రజలు తమ వయసు కంటే తక్కువ వయసు ఉన్నట్లుగా భావిస్తున్నారని, దీనివల్ల శారీరక శ్రమ తగ్గిపోతోందని అన్నాడు. వ్యక్తిగతంగా తన ఫిట్‌నెస్‌ను నిలబెట్టుకోవడానికి ఇంట్లోనే సాధన చేస్తున్నానని ధోనీ తెలిపారు. తన కుమార్తెకూ క్రీడల పట్ల ఆసక్తి లేదు ధోనీ తన కుటుంబ విషయాలను పంచుకుంటూ, తన కుమార్తె క్రీడలపట్ల ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. ఆమె శారీరకంగా శ్రమించదని నేనే చెబుతున్నాను. అదే పరిస్థితి అనేక పిల్లల్లో ఉంది,” అని ధోనీ వ్యాఖ్యానించారు. పిల్లలందరికీ వ్యాయామం, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు.




# భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వైకుంఠమ్ 3 కాంప్లెక్స్ నిర్మాణం



**తిరుమల :** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం రోజురోజుకూ భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతున్న నేపథ్యంలో తిరుమల వెలుపల కిలోమీటర్ల క్యూలైన్లకు స్వస్తిపలకడానికి వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్ 3 నిర్మాణం చేపట్టేందుకు నిపుణుల కమిటీని టిటిడి బోర్డు ఏర్పాటు చేసింది. ఈ కమిటీ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నివేదికలిస్తే వైకుంఠమ్ 3 క్యూకాంప్లెక్స్ నిర్మాణం చేపట్టేందుకు బ్రహ్మోత్సవాల్లోపు నిర్ణయం తీసుకునే దిశగా అడుగులేస్తోంది. అలాగే హిందూ ధార్మికసంస్థ టిటిడిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులపై నిఘా పెట్టామని, అలాంటి ఉద్యోగులను ఎవరినీ వదలిపెట్టే ప్రసక్తేలేదని కూడా బోర్డు ఛైర్మన్ బిఆర్ నాయుడు స్పష్టం చేశారు. క్యూలైన్ల నియంత్రణకు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 3 నిర్మాణంతోనే,2000లో వైకుంఠమ్ 2 కాంప్లెక్స్ నిర్మాణం” శీర్షికతో ప్రత్యేక కథనం, మూడురోజుల క్రిందట“అన్యమత ఉద్యోగులపై చర్యలేవీ!?” కథనాలు ప్రచురితమ య్యాయి. బోర్డు సభ్యులు ఈ కథనాలపై టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు మంగళవారం సమావేశంలో కీలకంగా చర్చించి అభిప్రాయాలు వెలువడించారు. వేలాదిమంది భక్తుల వెలుపల క్యూలైన్ల నియంత్రణకు వైకుంఠమ్ 3 క్యూకాంప్లెక్స్ నిర్మాణం శరణ్యమనే అభిప్రాయాలపై ఏకీభవించారు. వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ లలో 62కంపార్టుమెంట్లు నిండిపోతున్నాయి. ఒక్కోకంపార్టుమెంట్లో 400మంది లెక్కన 25వేలమంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ప్రస్తుతం తిరుమలలో 40వేలమంది భక్తులు వస్తేనే వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్సు నిండిపోయి నారాయణగిరిషెడ్లు నిండి ఆలయం వెలుపల మూడు కిలోమీటర్లు దూరం శిలాతోరణం వరకు భక్తుల లైన్లు వ్యాపిస్తున్నాయి. భక్తులకు అప్పటి సంఖ్యకు తగట్లు అవసరాలకు కనీసం తలదాచుకునేందుకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు.

# సిజేరియన్ ప్రసవాల తగ్గింపుపై దృష్టి : మంత్రి సత్యకుమార్

**విజయవాడ :** రాష్ట్రంలో సిజేరియన్ ప్రసవాల తగ్గింపుపై వైద్యారోగ్య ప్రత్యేక దృష్టిని సారించింది. ప్రభుత్వాస్పత్రుల్లో సహజ ప్రసవాలు విస్తృతం మంత్రి



శ్రీ సత్యకుమార్ యాదవ్ చేయాలన్నారు. ఈ దిశగా సుశిక్షితులైన మిడ్వైవ్స్ (ప్రసూతి సహాయకులు) ద్వారా సహజ ప్రసవాల్ని ప్రోత్సహించే పథకానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ప్రస్తుతం ప్రసవ సమయాల్లో ప్రభుత్వాసుపత్రుల్లోని స్టాఫ్ నర్సులే ప్రసూతి సేవల్ని అందిస్తున్నారు. వీరికి వివిధ అంశాలపై తగిన పరిజ్ఞానం, శిక్షణ కొరవడడంతో సిజేరియన్ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ లోటును తీర్చేందుకు ఎంపిక చేసిన స్టాఫ్ నర్సులకు 18 నెలల పాటు ప్రసవానికి ముందు, ప్రసవ సమయం, ప్రసవానంతర సేవలకు సంబంధించిన అంశాలపై సమగ్ర శిక్షణ అందించి మహిళలు సహజ ప్రసవాల పట్ల మొగ్గు చూపేలా ఈ ప్రత్యేక పథకాన్ని రూపొందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 1264 మిడ్వైవ్స్ నియామకంతో ప్రసవ సేవల నాణ్యతకు బలపడుతుంది తొలి విడతలో సంవత్సరానికి 600 నుంచి 6000 పైగా ప్రసవాలు జరుగుతున్న 86 ప్రభుత్వాసుపత్రుల్లో సుశిక్షితులైన 1264 మంది ప్రసూతి సహాయకుల్ని నియమిస్తారు. వీరు వివిధ సమయాల్లో అందించాల్సిన న సేవలు, విధులపై సమగ్ర జాబ్ చార్టును రూపొందించి ప్రసూతి సేవల నాణ్యతను ఈ పథకం కింద పెంచుతారు. ఔట్ పేషెంట్(ఓపీ) సర్వీసుల్లో భాగంగా గర్భవతుల పూర్వ ఆరోగ్య వివరాలు, ప్రస్తుత స్థితి, ప్రసవ విషయ పరిజ్ఞానం, సరైన పోషణ, వ్యాయామ అవసరాలు, సహజ ప్రసవాల వల్ల కలిగే లాభాలను శిక్షణ పొందిన మిడ్వైవ్స్ అందిస్తారు. లేబర్ రూముల్లో ప్రసవ నొప్పులకు సంబంధించిన విషయ పరిజ్ఞానం మరియు వాటిని భరించే విధానం, సహజ ప్రసవానికి అవసరమైన సలహాలు, ఏవైనా క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యే అవకాశాల గుర్తింపు మరియు చేపట్టాల్సిన చర్యలపై వీరు తగు సలహాలిస్తూ అప్రమత్తంగా ఉంటారు. తల్లీబిడ్డల ఆరోగ్యంపై దృష్టి.. సిజేరియన్ తగ్గించడమే లక్ష్యం ప్రసవానంతరం తల్లి మరియు బిడ్డ ఆరోగ్య పరిస్థితి అంచనా, తల్లిపాల విశిష్టతను వివరించడంతో పాటు తల్లీబిడ్డల మధ్య మానసిక అనుబంధాన్ని పెంచడం, ప్రసవానంతరం ఎదురయ్యే సమస్యలపై దృష్టి పెడతారు. ప్రస్తుత స్టాఫ్ నర్సుల విషయ పరిజ్ఞానం, శిక్షణా రాహిత్యాల వలన ప్రసవ సమయాల్లో డాక్టర్ల పాత్ర ఎక్కువగా ఉండడంతో.. సిజేరియన్ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఒక అంచనా. ఆంధ్ర ప్రభుత్వ సాయంతో జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్ హెచ్ ఎం) కింద అమలయ్యే ఈ పథకానికి సంబంధించిన పలు అంశాల్ని లోతుగా చర్చించి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు.